
నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం 12, ఆగష్టు 2024 16 పేజీలు

# ఎట్టి పరిస్థితులలో డిండి, ఎస్ఎల్‌బిసిల పూర్తి

- జిల్లా ప్రాజెక్టులపై డిండిలో సమీక్ష
- రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



డిండి, ఆగస్టు 11,ప్రభాతవార్త

నల్గొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గం పరిధిలో చేపట్టిన డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుతోపాటు,ఎస్ఎల్ బిసి సొరంగం పనులనుపూర్తి చేసి తీరుతామని రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. ఒకరోజు

16లో...



8 లో..

# పక్కా ప్రణాళికతో... ముందుకు



- ప్రజలకు చేరువ అయ్యేందుకు పల్లెల్లో పర్యటనలు
- జవాబుదారి తనం పెంపుపై ప్రత్యేక దృష్టి
- సమస్యల పరిష్కారానికే ప్రజాపాలన సేవా కేంద్రం
- పాలనపై మార్క్ చూపిస్తున్న జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే

భువనగిరి, ప్రభాతవార్త ::

పక్కా ప్రణాళికలతో ముందుకు వెళ్ళడమే కాకుండా ప్రజలకు చేరవయ్యేందుకు పల్లెల్లో పర్యటనలు చేస్తూ పాలనపై జిల్లా కలెక్టర్ హను మంతు కే.జెండగే ప్రత్యేక దృష్టి సారించారు. తాను విధుల్లో చేరిన కొద్ది రోజులకే అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడడంతో పారదర్శకంగా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడంలో సఫ లీకృతం అయ్యారు. నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకునేలా జిల్లా కలెక్టర్ విస్తృత స్థాయిలో నిర్వహించిన అవగాహన సదస్సును, సమావేశాల ఫలితంగా రాష్ట్ర స్థాయిలోనే యాదాద్రిభువనగిరి జిల్లాలో అత్యధికంగా అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకుని జిల్లా ఎన్నికల అధికారిచే ప్రశంసలు అందుకున్నారు. ఇదే వాతావరణంలో ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో కలెక్టర్ హనుమంతు కే.జెండగే ఎక్కడ శాంతిభద్రతలకు విఘాతం తలెత్త కుండా అధికారులను ఎప్పటి కప్పుడు అప్రమత్తం చేస్తూ ఎన్నికల సరళిని ప్రశాంతంగా ము గించడంతో పాటు రికార్డు స్థాయిలో పోలింగ్ నమోదైన తీరు పట్ల రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులు జిల్లా

# ఏడాది లోపు ఐదు ఎత్తిపోతలు పూర్తి చేస్తాం..

- సరిపడా నిధులు అందుబాటులో ఉన్నాయ్
- ఎమ్మెల్యే విన్నపం మేరకు వాచ్యతండా ఎత్తిపోతలతో పాటు 3 చెక్ డ్యాములు మంజూరు
- రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

16లో...



మిర్యాలగూడ, ప్రభాతవార్త

రైతుల జీవితాలలో వెలుగులు నింపాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం మిర్యాలగూడ నియోజకవర్గం అడవిదేవులపల్లి మండలంలోని దున్నపోతులగండి ఎత్తిపోతల పథకం పనులను మంత్రి మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్)తో కలిసి పరిశీలించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రూ. 219.19 కోట్ల వ్యయంతో చేపడుతున్న ఎత్తిపోతలకు సంబంధించి పంపుహౌస్, అప్రోచ్ కాలువ పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. ఈ ఎత్తిపోతల ద్వారా ఉల్సాయిపాలెం, మొల్కచర్ల, బాల్నేపల్లి, చాంప్లతండా, కొత్తనందికొండ, అడవిదేవులపల్లి, చిట్యాల గ్రామాల పరిధిలోని 12,239 ఎకరాల అయకట్టుకు సాగు నీరు అందుతుందన్నారు. అదే విధంగా దామరచర్ల మండలంలో రూ. 259.25 కోట్లతో చేపట్టిన ఎత్తిపోతలపథకం ద్వారా బొత్తలపాలెం, రాజాగట్టు, దామరచర్ల, నర్సాపూర్, తాళ్లవీరప్పగూడెం,

2లో...

# భారమైన భోజన పథకం



- బకాయి పడ్డ బిల్లులు
- అప్పులు చేసి పథకాన్ని నిర్వహిస్తున్న ఏజెన్సీలు
- ఆరు మాసాలుగా అడ్రస్ లేని గౌరవ వేతనం
- పెరుగుతున్న ధరలకు అనుగుణంగా బిల్లులు పెంచాలి
- నెలవారీగా బిల్లులు చెల్లించాలి

ప్రభాతవార్త, సూర్యాపేట:

ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వము ప్రవేశపెట్టి అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ భారంగా పరిణమించిందని ఏజెన్సీల మహిళలు వాపోతున్నారు. బిల్లులు నెలవారీగా చెల్లించకపోవడం, నిత్యవసర వస్తువుల, కూరగాయల ధరలు విపరీతంగా పెరగడంతో నష్టం వస్తుందని వారు అంటునరఆనరు. అప్పులు తెచ్చి భోజన పథకాన్ని నిర్వహించాలంటే భారమవుతుందని, అప్పులకు వడ్డీ పెరుగుతుండడంతో ఏమి చేయాలో అర్ధం కాని పరిస్థితి నెలకొందని ఏజెన్సీల మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్ధుల సంఖ్యను పెంచేందుకు ప్రభుత్వము పలు కార్యక్రమాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుంది.



# విజృంభిస్తున్న...... విష జ్వరాలు

16 లో..



- మండలంలో అధిక సంఖ్యలో డెంగ్యూ కేసులు
- లెక్కలేనన్ని మలేరియా,టైఫాయిడ్ జ్వరాలు
- ప్రతి ఇంటిలో జ్వరం కేసులు నమోదు ఆరోగ్య అధికారుల పర్యవేక్షణ లోపం
- గ్రామాలలో సీజనల్ వ్యాధులపై అవగాహన లేమి

# భారమైన భోజన పథకం

**మొదటి పేజి తరువాయి :**

విద్యార్థులు సక్రమంగా వినియోగించుకోకపోవడంతో పథక లక్ష్యం దెబ్బతింటుంది. ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నోటు పుస్తకాలు, పాఠ్యపుస్తకాలు, ఒక్కొక్క విద్యార్థికి రెండు జతల యూనిఫామ్స్ అందజేస్తూ మధ్యాహ్నం భోజన పథకాన్ని కూడా అమలు చేస్తున్నారు. పథకం ఉద్దేశం మంచిది అయినప్పటికీ బిల్లులు బకాయి పడడంతో లక్ష్యం దెబ్బతింటుంది. నెలల తరబడి బిల్లులు బకాయి పడడంతో ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి సారిస్తున్నారు. కొందరు ఏజెన్సీల మహిళలు భోజన పథకాన్ని నిర్వహించలేక మధ్యలోనే వదిలేసి వెళుతున్నారు. దీంతో భోజన పథకం ఉద్దేశం దెబ్బతింటుంది. గత కొంతకాలంగా నిత్యవసర వస్తువుల ధరలు, కూరగాయల ధరలు విపరీతంగా పెరగడంతో ప్రభుత్వము చెల్లించే బిల్లులకు వ్యత్యాసం ఉండడంతో నష్టపోతున్నామని భోజన పథక నిర్వహణ ఏజెన్సీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆరు మాసాలుగా సక్రమంగా బిల్లులు రాక ఇబ్బందులు పడుతున్నారు. గౌరవ వేతనం కూడా సక్రమంగా చెల్లించడం లేదు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో 3,210 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. నల్లగొండ జిల్లాలో 1483 పాఠశాలలు, సూర్యాపేట జిల్లాలో 1266 పాఠశాలలు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 729 ప్రభుత్వ పాఠశాలు ఉన్నాయి. భోజన పథక నిర్వహణకు గాను సన్న బియ్యాన్ని పౌరసరఫరాల శాఖ నుండి సరఫరా చేస్తారు. మధ్యాహ్నా భోజనంలో ఆకుకూరలు, వారానికి మూడు కోడిగుడ్లు అందజేయాలి, గుడ్డుకు రూ.5 చెల్లిస్తారు. ప్రభుత్వము చెల్లించే బిల్లులు సరిపోకపోవడంతో అప్పులు చేయాల్సి వస్తుందని వాపోతున్నారు. ఒకటో తరగతి నుంచి 5వ తరగతి వరకు విద్యార్థులకు కుకింగ్ ఛార్జీల కింద ఒక్కొక్కరికి రూ.5.45 చెల్లిస్తారు. ఆరవ తరగతి నుంచి 8వ తరగతి వరకు విద్యార్థులకు రూ.7.17, 9,10 తరగతుల విద్యార్థులకు రూ.9.95 చొప్పున చెల్లిస్తారు. గత విద్యా సంవత్సరం సంబంధించి 9,10 తరగతుల బిల్లును జనవరి నుంచి ఏప్రిల్ నెల వరకు రావాల్సి ఉంది. ఈ విద్యా సంవత్సరం జూన్, జూలై మాసాల బిల్లులు నేటికీ మంజూరు కాలేదు. లక్షల్లో బిల్లులు పెండింగ్‌లో ఉడడంతో ఏజెన్సీల మహిళలు ఏమి చేయాలో అర్థం కాని పరిస్థితి నెలకొంది. బిల్లులు నెలవారీగా రాకపోవడం కూరగాయల, నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరగడము దీనికి తోడు గుడ్ల ధరలు కూడా ఆకాశాన్ని భోజన పథకాన్ని నిర్వహించలేకపోతున్నామని ఏజెన్సీల మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా పప్పుల ధరలు కూడా విపరీతంగా పెరిగాయి. టమాట, దోసకాయలు, ఆలుగడ్డ, బీరకాయ, దొండకాయతో పాటు ఆకుకూర ధరలు పెరిగాయి. ఒక్కొక్క కూరగాయల ధరలను పరిశీలిస్తే కిలో రూ.60కు తక్కువగా ఏ కూరగాయల ధరలు లేవు. దీంతో ప్రభుత్వము చెల్లించే బిల్లులు సరిపోక అప్పుల పాలు కాక తప్పడం లేదని ఏజెన్సీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. మార్కెట్‌లో ఒక్క గుడ్డు రూ.7 ఉంది. ప్రభుత్వము రూ.5 మాత్రమే చెల్లిస్తూ ఉండడంతో ఒక్కొక్క గుడ్డుకు రూ.2 నష్టం వస్తుందని వారు అంటున్నారు. ధరలు పెరుగుతున్నప్పుడు అందుకు అనుగుణంగా బిల్లులు పెంచడం లేదని అంటున్నారు. ముఖ్యంగా విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలో భోజన పథకం నిర్వహణ మరింత భారమైంది. అంతేకాకుండా ఆరు మాసాలుగా గౌరవ వేతనం ఇవ్వడం లేదు. భోజన పథక ఏజెన్సీల మహిళలకు ఒక్కొక్కరికి నెలకు రూ.1000 గౌరవ వేతనము చెల్లిస్తారు. ఆరు మాసాలుగా అందకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. ఇది ఇలా ఉండగా పాఠశాలల్లో మధ్యాహ్నా భోజన పథక నిర్వహణకు వంటశాలలు అన్ని పాఠశాలల్లో లేవు. కొన్ని పాఠశాలల్లో మాత్రమే వంటశాలలు ఉన్నాయి. దీంతో తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. పాఠశాలల్లో ఆరుబయట వంటలను8 తయారు చేయాల్సి వస్తుంది. భోజన పథకానికి సంబంధించి బియ్యము తదితర సామాగ్రిని భద్రపరిచేందుకు వంటశాలలు లేకపోవడంతో ఏజెన్సీల మహిళలు ఇళ్లలోనే భద్రపరచాల్సి వస్తుంది. ఎక్కువ పాఠశాలల్లో వంటశాలలు అసంపూర్తిగా ఉన్నాయి. సరిపడా నిధులు మంజూరు చేయక చేసిన నిధులు సరిపోక కాంట్రాక్టర్లు మధ్యలోనే వదిలేశారు. వంట గదులు నిర్మించాలని విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు చేస్తున్న విజ్ఞప్తులు అమలుకు నోచుకోవడం లేదు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వము అనేక చర్యలను తీసుకుంటుంది. పూర్తిస్థాయిలో అమలు చేయడంలో జాప్యం జరుగుతుండడంతో పథకాల లక్ష్యము దెబ్బతింటుంది. మధ్యాహ్నం బోజన పథక బిల్లును పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పెంచాలని, నెలవారీగా బిల్లులను చెల్లించాలని గౌరవ వేతనాలు మంజూరు చేయాలని ఏజెన్సీల మహిళలు కోరుతున్నారు. లేనిపక్షంలో ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి సారించాల్సి వస్తుందని వారు అంటున్నారు.

## అమ్మవార్ల ఆలయాల్లో భక్తుల కోలాహలం

*అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 11 ప్రభాతవార్త:*



మండలంలోని పలు అమ్మవార్ల దేవాలయాలలో భక్తులతో సందడి నెలకొంది. మండల పరిధిలోని వినాయకపురం సమీపంలో వేంచేసి ఉన్న శ్రీ చిలకల గండి ముత్యాలమ్మ తల్లి దేవాలయంలో ఉదయం నుండి అనేక మంది భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకొని మొక్కుబడులు చెల్లించుకొని పూజలు చేశారు. పలు ప్రాంతాల నుండి భక్తులు వచ్చి పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అదే విధంగా వేదాంతపురం గ్రామ శివారు అటవీ ప్రాంతంలో వేంచేసి ఉన్న అమ్మవారం ఆలయంలో అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేశారు. వీటితో పాటు మండల సరిహద్దు అటవీ ప్రాంతంలో వేంచేసి ఉన్న శ్రీ గుబ్బలమంగమ్మ తల్లి దేవాలయానికి ఆదివారం భక్తులు పోటెత్తారు. మండలంతో పాటు కుక్కునూరు, వేలేరుపాడు, దమ్మపేట, జంగారెడ్డిగూడెం, విజయవాడ, ఏలూరు తదితర ప్రాంతాల నుండి భక్తులు పలు వాహనాల్లో వచ్చి అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. భక్తుల రాకతో అటవీ ప్రాంతం కిక్కిరిసిపోయింది. అమ్మ వారికి పూజలు చేసి మొక్కబడులు చెల్లించుకున్నారు.

## ద్విచక్రవాహనం- ట్రాక్టర్ ఢీ

**ఒకరు మృతి**

*అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 11 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని వినాయకపురం పెట్రోల్ బంక్ వద్ద ఎదురెదురుగా ట్రాక్టర్, ద్విచక్రవాహనాలు ఢీ కొన్న ఘటనలో ఒకరు మరణించడం జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కుక్కునూరు మండలం రాయిగొమ్ము గ్రామానికి చెందిన ఘంటసాల శ్రీనివాస్ వినాయక పురం ముత్యాలమ్మ గుడి వద్ద వంటచేయడానికి వెళ్ళాడు. తిరిగి స్వగ్రామం రాయిగొమ్ము వెళ్తున్న క్రమంలో వినాయకపురం సమీప పెట్రోల్ బంక్ వద్ద ఎదురుగా వస్తున్న ట్రాక్టర్‌లు పరస్పరం అదుపుతప్పి ఢీ కొనడం జరిగింది. దీంతో ద్విచక్రవాహనంపై నుండి ట్రాక్టర వెళ్ళగా శ్రీనివాస్ అక్కడికక్కడే మరణించాడు. బైక్‌పై ఉన్న మరో వ్యక్తి చింతా రమణమూర్తికి గాయాలు కాగా హుటాహుటీన ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పోలీస్‌లు సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరిస్తున్నారు.

# మాకు న్యాయం చేయండి

**-అవసరమైతే సీబీఐ విచారణ కోరుతాం**

**-నలబోలు ఇండస్ట్రిస్ మేనేజింగ్ డైరెక్టర్ నలబోలు ధర్మారెడ్డి**

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*

మాకు న్యాయం చేయండి అంటూ యాదగిరిగుట్టకు చెందిన చెందిన నలబోలు ఇండస్ట్రీస్ మేనేజింగ్ డైరెక్టర్ నలబోతు ధర్మారెడ్డి మీడియా ముందు గోడు వెలబుచ్చాడు. ఈ సందర్భంగా ధర్మారెడ్డి మాట్లాడుతూ .. నలబోలు ధర్మారెడ్డి మాట్లాడుతూ.. యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామపంచాయతీలో సర్వే నెంబర్ 424 భూమిలో కంపెనీ పెట్టేందుకుగాను కొండల్ రెడ్డి వారసుల నుంచి నూట తొంబై ఎనిమిది ఎకరాలు భూమిని నలబోలు ఇండస్ట్రీస్ మేనేజింగ్ డైరెక్టర్ నలబోలు ధర్మారెడ్డి కొనుగోలు చేసామన్నారు. భూమి రికార్డు ప్రకారం 424 సర్వే నెంబర్‌లో గల 275 ఎకరాల భూమికి 1965 సంవత్సరంలో చింటకుంట్ల కొండల్ రెడ్డి అప్పటి భూ యజమాని అబూ సయ్యేద్ సాహెబ్‌కి పిటీ దారుడుగా ఉన్నాడని, అదే సంవత్సరంలో కొంత డబ్బులు అప్పుగా అబు సయ్యేదు కొండల్ రెడ్డి వద్ద తీసుకొని దానికి గాను తనకున్న 275 ఎకరాల భూమిలో 240 ఎకరాల భూమిని కండీషనల్ మార్టిగేజ్ చేశారని పేర్కొన్నాడు. అనగా రెండు సంవత్సరాల కాలంలో తీర్చలేని యెడల నీవే యజమాని అని, దానిపై నా వారసులకు ఎటువంటి హక్కు ఉండదని రిజిస్టర్ సేల్ డీడ్ అగ్రిమెంట్ చేసుకున్నారని, దానిని అమ్ముకోవచ్చు అనే విధంగా అగ్రిమెంట్ చేసుకున్నారని, ఇట్టి భూమిని రక్షిత కౌలుదారు అయిన కొండల్ రెడ్డి పట్టాదారుగా అయ్యారని, సుమారు 50 సంవత్సరాలుగా భూమి మీద కబ్జాలో ఉందని అన్నారు. తదనంతరం వారి కుమారులు హక్కు దారులుగా ఉన్నారని, దీనిని 2013 సంవత్సరంలో చింతకుంట్ల వారసులు నల్లబోలు




ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ వారికి 198 ఎకరాలు అమ్మడం జరిగిందని, కానీ నల్లబోలు ఇండస్ట్రీస్ వారికి మూటేషన్ అవ్వడం ఆలస్యం అవుతుండడంతో వారు హైకోర్టును ఆశ్రయించారని తెలియజేశారు. అట్టి కేసు కోర్టులో ఉండగానే మాజీ సర్పంచ్ కర్రె వెంకటయ్య, మాజీ ఎంపీటీసీ భర్త కర్రె వీరయ్య, పి.ఉపేందర్ రెడ్డి, ఎండీ.ఖలీల్‌లు అధికారులతో కుమ్మక్కై దానికి అనర్హులైన వారసులను, నకిలీ కాగితాలు సృష్టించి వారి పేరు మీద దాదాపు 56 ఎకరాల భూమిని అక్రమంగా డబుల్ రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఈ అక్రమ రిజిస్ట్రేషన్ మీద కూడా నల్లబోలు ఇండస్ట్రీస్ వారు హైకోర్టును ఆశ్రయించారని తెలిపారు. కోర్టు నుండి స్టే తెచ్చుకున్నారని, కానీ రిజిస్ట్రేషన్




చేసుకున్న వ్యక్తులు మాత్రం అక్రమంగా భూమి మీదకి వచ్చి చదును చేస్తున్నారని, ప్రశ్నించగా మాదే భూమి అని బెదిరింపులకు పాల్పడుతున్నారని, మమ్మల్ని భయ భ్రాంతులకు గురి చేస్తున్నారని వాపోయారు. ఇట్టి విషయాలపై డయల్ 100కి, పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా, కోర్టుల్లో కేసులు ఉన్నా కూడా వారు ఆగడం లేదని, కంపెనీ కోసం పొల్యూషన్ కంట్రోల్ కోసం కాపాడుతున్న చెట్లను కూడా నరికి వేస్తున్నారని ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వారికి సైతం పర్యావరణాన్ని రక్షించాలి అని చెప్పిన కూడా పట్టించుకోవడం లేదని, ఇట్టి స్కాం పాల్గొన్న అధికారులను కూడా కోర్టు ద్వారా శిక్షించాలని కంపెనీ యజమాని అయిన నల్లబోలు ధర్మారెడ్డి కోరుతున్నారు. అవసరమైతే సీబీఐ విచారణ కోరుతామని తెలిపారు. మాకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

**ఈ విషయమై యాదగిరిగుట్ట డిప్యూటీ తహసిల్దార్ నరసింహ రావును ప్రభాతవార్త వివరణ కోరగా :**

గ్రామంలో సర్వే నెంబర్ 424లో భూమిని నలబోలు ఇండస్ట్రీస్ మేనేజింగ్ డైరెక్టర్ నలబోలు ధర్మారెడ్డి హైకోర్టును ఆశ్రయించారని, కోర్టు



నుండి స్టే తెచ్చుకున్నారని, కోర్టు ఆర్డర్ ప్రకారం ఆ సర్వే నెంబర్ బ్లాక్ చేయబడిందని, అప్పటి నుంచి ఇప్పటివరకు ఎవరికి పాసు బక్కులు జారీ చేయబడలేదని అన్నారు. విచారణ జరిపించి అధికారులకు, ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించనున్నట్లు తెలియజేశారు.






# గంజాయిని విక్రయిస్తున్న ఇరువురి అరెస్టు

**2ప్యాకెట్లు స్వాధీనం, 2సెల్‌ఫోన్లు సీజ్**

**డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యం**

**శాలిగౌరారం సిఐ కొండల్‌రెడ్డి**

*కట్టంగూర్,ఆగస్టు 11,ప్రభాతవార్త*

అక్రమంగా గంజాయిని విక్రస్తున్న ఇరువురి అరెస్టు చేసి వారి వద్ద నుంచి రెండు గంజాయి ప్యాకెట్లను స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించిన సంఘటన మండలకేంద్రంలో చోటుచేసుకుంది. ఈ కేసుకు సంబంధించి శాలిగౌరారం సిఐ కె.కొండల్‌రెడ్డి అందించిన వివరాల ప్రకారం ఆదివారం రోజున కట్టంగూర్ గ్రామశివారులో ముగ్గురు వ్యక్తులు గంజాయిని విక్రస్తున్నారన్న సమాచారంతో కట్టంగూర్ సబ్ ఇన్‌స్పెక్టర్ నన్నెపంగ శ్రీను ఆధ్వర్యంలో కట్టంగూర్ పోలీసులు అక్కడికి వెళ్లగా వారు గంజాయి ప్యాకెటలతో కూడిన బ్యాగులతో ఉండగా వారు పోలీసుల రాకను గమనించి పారిపోతుండగా పోలీసులు వారిని వెంబడించగా ఇద్దరు పట్టుబడగా మరో వ్యక్తి పారిపోయాడు. పట్టుబడ్డ వారి వివరాలు తెలుసుకోగా మండలంలోని ఈదులూరు గ్రామానికి చెందిన కురుమిల్ల శివ, నార్కట్‌పల్లి మండలకేంద్రానికి చెందిన మంద మధులుగా, పారిపోయిన వ్యక్తి ఈదులూరుకు చెందిన నామ శ్రీకాంత్‌గా గుర్తించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సిఐ కె.కొండల్‌రెడ్డి మాట్లాడుతూ పట్టుబడిన ఇరువురి వ్యక్తుల నుంచి దాదాపు 745 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నామని, దాని విలువ రూ.18,625లు ఉంటుందని, వారి వద్ద నుంచి 2 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. వీరు ఒక సంవత్సర కాలంగా గంజాయి వ్యాపారం చేస్తున్నారని, చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని గుర్తు తెలియని వ్యక్తుల నుంచి కొనుగోలు చేసి కట్టంగూర్, నార్కట్‌పల్లి తదితర మండలాల్లోని గ్రామాల్లో విక్రయిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కొనుగోలు చేసిన దాదాపు 20మందిని విచారించి వారికి కౌన్సెలింగ్ ఇచ్చినట్లు తెలిపారు. ఈమేరకు వీరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు. ఈ కేసును ఛేదించిన శాలిగౌరారం సిఐ కొండల్‌రెడ్డిని, కట్టంగూర్ ఎస్ఐ నన్నెపంగ శ్రీనును, కట్టంగూర్



పోలీస్‌సిబ్బందిని నల్లగొండ సబ్ డివిజనల్ పోలీస్ అధికారి కె.శివరాంరెడ్డి అభినందించారు.

**డ్రగ్స్ నిర్మూలనకై స్పెషల్ డ్రైవ్స్...సిఐ**

తెలంగాణ రాష్ట్రంలో డ్రగ్స్ నిర్మూలన నిమిత్తం, ప్రత్యేక డ్రైవ్‌లను జిల్లా ఎస్పీ శరత్‌చంద్రపవార్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నట్లు శాలిగౌరారం సిఐ కొండల్‌రెడ్డి వెల్లడించారు. ఈసందర్భంగా సిఐ మాట్లాడుతూ జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చేందుకు మిషన్ పరివర్తన్‌ను తీసుకురావడం జరిగిందన్నారు. మిషన్ పరివర్తన్‌లో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయం నందు గంజా పోలీస్ కంట్రోల్‌రూంను ఏర్పాటు చేయడం జరిగిందని, దీనిలో భాగంగా ఫోన్‌నెంబర్. 8712670266ను అందుబాటులో ఉంటుందని, దీనికి గానీ, 100 డయల్‌కు గానీ,సమీప పోలీస్‌స్టేషన్‌ను గానీ ఫోన్ చేసి గంజాయికి సంబంధించిన వివరాలను అందజేయాలని, వారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు. యువత గంజాయి మత్తులో పడకుండా తమ ఉజ్వల భవిష్యత్తును కాపాడుకోవాలని సిఐ సూచించారు. ఈ సమావేశంలో ఎస్ఐ నన్నెపంగ శ్రీను, హెడ్ కానిస్టేబుల్ మునాస సత్యనారాయణ,కానిస్టేబుళ్లు గంట శంకర్, దుర్గా ప్రసాద్, బండారు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# మైనారిటీ ఉద్యోగుల వెల్ఫేర్ సంఘం జిల్లా కార్యవర్గ సమావేశం

*నాగార్జునసాగర్ 11 ప్రభాతవార్త*




తాజుద్దీన్ అధ్యక్షతన హిల్ కాలనీలోని మేవా భవనం ఇఇ-25లో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా మేవా నేషనల్ కౌన్సిల్ మెంబర్ షేక్ చాంద్‌పాష హాజరై నూతన భవన నిర్మాణం కోసం ముఖ్యమంత్రికి జిల్లా మంత్రులకు, స్థానిక ఎమ్మెల్యేకు వినతిపత్రాలు ఇచ్చి నూతన భవన నిర్మాణానికి ప్రయత్నం చేస్తారని హామీ ఇచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మేవా నాయకులు అహ్మద్ కాలీం, ముబీన్, వహీద్, నందికొండ మేవా నాయకులు తాజుద్దీన్, మహబూబ్ జానీ, గౌస్ భాయ్, సుభాని, నసీర్, అజగర్, ఫసి, జహీరుద్దీన్, హాఫీజ్, అబ్దుల్, వహెద్ తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న వరద బాదితుల నిధి సేకరణ

*బీబీనగర్, ఆగస్టు 11 ప్రభాతవార్త*



బీబీనగర్ మండల కేంద్రంలో ఆదివారం కేరళ వయనాడ్ వరద బాధితులకు సిపిఎం, వ్యవసాయ కార్మిక సంఘంల సంయుక్త ఆద్వర్యంలో నిధి సేకరణ కార్యక్రమాలను ఆదివారం చేపట్టారు. ఈ సందర్బంగా సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్ మాట్లాడుతూ వయనాడ్ వరద బాధితులకు తమవంతు సంఘీభావం తెలిపి తోసిన ఆర్థిక సమాయం అందించాలన్నారు. ఈ సందర్బంగా సేకరించిన రూ.4053లను వరద బాధితులకు అందజేయన్నుట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం, వ్యవసాయ కార్మిక సంఘంల నాయకులు బండారు శ్రీరాములు, మేగోటి భిక్షపతి, పబ్బతి యాదగిరి, ముదురుగళ్ల విష్ణు తదితరులున్నారు.

# బీబీనగర్ ప్రాంత మహిళలకు ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్





*బీబీనగర్, ఆగస్టు 11 ప్రభాతవార్త*

బీబీనగర్‌లో గల ఆర్అండ్ డీ గెస్ట్ హౌజ్‌లో ఫెర్నాండేజ్ హాస్పత్రి, సి.పాత్ ల్యాబ్స్, ప్యూహ్ మెడో కలిసి ఆగస్టు 11 నుంచి 18వ తేదీ వరకు సమగ్ర ఆరోగ్య పరీక్షలతో పాటు, రొమ్ము, సెరి ్వకల్ క్యాన్సర్‌లను ముందు గానే పరీక్షలు చేయనున్నట్లు సి.పాత్ ల్యాబ్స్ ఎండి డా॥రజని చక్రవర్తి తెలిపారు. శనివారం ప్రారంభమైన వైద్య పరీక్షల విబిరంలో వారు మాట్లాడుతూ ఇది ఒక ఉచిత శిభిరం. ఎటువంటి ఖర్చు లేకుండా చుట్టు పక్కల గ్రామాల్లోని మహిళలు ఈ దసవకాశాన్ని వినియోగించుకోవాలని, అత్యాధునికమైన (ఎల్‌బిసి)లిక్విడ్ బేస్ట్ సైటోలజీ అను క్యాన్సర్ గుర్తింపు పరీక్షను ఉపయోగించి క్యాన్సర్ రాక మునుపే, వచ్చే అవకాశం ఉన్న మహిళలున గుర్తిస్తారు. వారికి తగు చికిత్స, తీసుకోవాల్సిన తరుపరి చర్యల గురించి, తీసుకోవాల్సిన తదుపరి చర్యల గురించి అవగాహన కల్పిస్తారు. ఈ శిబిరంలో నిపుణులు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు స్వయంగా పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇటీవలి కాలంలో మన ప్రధాని పార్లమెంట్‌లో సెర్వికల్ క్యాన్సర్ నిర్మూలనకు తమవంతు కృషి చేస్తామన్నారు. ఈ వారం రోజుల పాటు శిబిరంలో ఆ మహా ఆశయంలో చిన్న ప్రయత్నం. వారం రోజుల్లో సుమారు 3 వేల మందికి పైగా పరీక్షలు నిర్వహించడం కోసం ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతున్నట్లు నిర్వహకులు తెలిపారు. పరీక్షలకు వచ్చే మహిళలకు బాంబినో పాస్తా ఫుడ్స్ ఇండస్ట్రీస్ ఆర్థిక సహాయం అందించడం జరగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డా॥సంధ్య, ప్రొ.రేణు జాన్, డా॥కామేశ్వరీ తదితరులున్నారు.

# వైనాడ్ వరద బాధితులను ప్రతి ఒక్కరూ అదుకోవాలి

*హాలియా, ప్రభాతవార్త. అగస్టు 11:*

కేరళలోని వైనాడ్ వరద బాధితులకు మానవతా దృక్పథంతో ప్రత ఒక్కరూ స్పందించి అదుకోవాలని సీఐటీయు జిల్లా ఉపాధ్యాక్షులు అవుతా సైదులు అన్నారు. అదివారం హాలియాలో వైనాడ్ వరద బాధితు లకు విరాళాలను సేకరించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తక్షణమే అదు కోవాల్సింది పోయి ప్రకృతి వైపరీత్యాలను కూడా రాజకీయం చేస్తున్నారని అవేదన వ్యక్తపరిచారు. తక్షణమే యుద్ధ ప్రాతిపాదికన కేరళ ప్రభుత్వాన్ని అదుకోవాలని దీనికి ప్రజలు, ప్రజాస్వామిక వాదులు పెద్ద ఎత్తున అండగా నిలవాలని పిలుపు నిచ్చారు. హాలియాలో సేకరించిన 3727 రూపాయలను జిల్లా కమిటీకి అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు నల్లబెల్లి జగదీష్, రమేష్, సీఐటీయు నాయకులు పొదిల వెంకన్న, లక్ష్మమ్మ, వెంకటమ్మ, నారమ్మ, సాయి, హర్షిత్, శివ తదితరులు పాల్గొన్నారు.




# నేడు విద్యుత్‌కు అంతరాయం

*హాలియా, ప్రభాతవార్త. అగస్టు 11:*

సోమవారం ఉదయం 10 గంటల 3 గంటల వరకు హాలియా సబ్ స్టేషన్ నందు అనుముల ఫీడర్ బ్రేకర్ మార్పిడి ఉన్నందున విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్లు హాలియా ఏఈ బాలు అదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అనుముల ఫీడర్ కింద అనుముల, అనుములవారిగూడెం, ఈశ్వర్ నగర్ గ్రామాలకు సప్లై నిలిపివేయనున్నట్లు తెలిపారు. విద్యుత్ గృహా, వాణిజ్య వినియోగ దారులు, రైతులు విద్యుత్ సిబ్బందికి, అధికారులకు సహాకరించాలని కోరారు.

# సహకార సంఘం ఆధ్వర్యంలో రైతులకు దీర్ఘకాలిక రుణాలు

**: సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి**



**చౌటుప్పల్, ఆగస్టు ॥ ప్రభాతవార్త** చౌటుప్పల్ ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘం ఆద్వర్యంలో దీర్ఘకాలిక రుణాలైన గేదెల పెంపకం, గొర్రెల పెంపకం, కోళ్ల ఫారం, ట్రాక్టర్లు, వరికోత మిషన్లు, పట్టు పురుగల పెంపకం, పాలీహౌజ్, పందిరి కూరగాయల సాగుకు రుణాలను అందజేయడం జరుగు తుందని సహకార సంఘం అధ్యక్షులు చింతల దామోదర్‌రెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రైతులను ఆదుకోవడం కోసం మెరుగైన రుణాలను అందించేందుకు చిత్తశుద్దితో పాటుపడుతున్నామన్నారు. రుణాలు కావాల్సిన రైతులు తమ కార్యాలయంను సంప్రదించాలని కోరారు.

# మేజర్ కాలువలకు నీటి విడుదలకై చర్యలు

<u>నడిగూడెం,ఆగష్టు11, ప్రభాతవార్త :</u>

సాగర్ ఎడమ కాలువ నీరు విడుదల చేసిన నేపథ్యంలో మండల పరిధిలోని మేజర్ కాలువలకు నీరు విడుదల చేసినందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. రైతులు డిమాండ్ మేరకు పలు చోట్ల మేజర్ కాలువలకు అధికారులు మరమ్మత్తులు జరిపిస్తున్నారు. మండల పరిధిలో 13 బీ కొమరబండ్ మేజర్, 14ఏ కొత్తగూడెం మేజర్, 14బీ పాలారం మేజర్ కాలువలు ఉన్నాయి. వీటి కింద నిర్ధేశించిన ఎకరాలకు నీరు అందించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. షెట్టర్‌లకు మరమ్మత్తులు జరిపించి నీటి విడుదలకు చర్యలు చేపట్టారు. కొంతకాలంగా కాలువ చివరి భూములకు నీరు అందక రైతులు నష్టపోతున్నారు. భూములను బీడులుగా ఉంచాల్సిన పరిస్థితి నెలకొంది. మేజర్ కాలువల్లో పూడికను తొలగించారు. కంపచెట్లను కూడా తొలగించి షెట్టర్‌ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నారు. నీటి సామర్ధ్యాన్ని పెంచి చివరి భూములకు నీరు అందేలా అధికారులు కృషి చేస్తున్నారు. మండలంలోని 15 గ్రామాలకు ఈ మూడు మేజర్ కాలువల ద్వారా సాగునీటి సరఫరా జరుగుతుంది. కొద్ది రోజులుగా మేజర్ కాలువలకు నీరు విడుదల చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికు కూడా రైతులు వినతిపత్రాలు అందజేశారు. ఈ క్రమంలో నాలుగైదు రోజుల్లో మేజర్ కాలువలకు నీరు విడుదల చేసి రైతులు ఇబ్బందులు తీర్చనున్నారు.

## పాస్ బుక్ ప్రమాణికంగా తీసుకొని రుణమాఫీ చేయాలి

<u>మునగాల ప్రభాతవార్త:</u>

రేషన్ కార్డు సంబంధం లేకుండా పాస్ బుక్ ప్రమాణికంగా ప్రభుత్వం రుణమాఫీ జరపాలని రైతు సంఘం మండల కమిటీ అధ్యక్షుడు చందా చంద్రయ్య, కార్యదర్శి దేశిరెడ్డి స్టాలిన్ రెడ్డి అన్నారు. ఆదివారం నిర్వహించిన మండల కమిటీ సమావేశంలో వారు మాట్లాడుతూ.. మొదటి విడత, రెండవ విడుతలో సాంకేతిక కారణాలతో రుణమాఫీ కానీ రైతులకు కూడా రుణమాఫీ చేయాలని, రుణమాఫీ అయిన రైతులకు తక్షణమే కొత్త రుణాలు మంజూరు చేయాలని, ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనందున ఎకరానికి రూ.7,500 చొప్పున రైతు భరోసా విధులు ఇచ్చి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో విఐపి మండల కన్వీనర్ బచ్చలకూర స్వరాజ్యం,



వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు కిన్నెర వెంకన్న, రైతు సంఘం నాయకులు సుంకరి పిచ్చయ్య, వెంకటాద్రి, మల్లారెడ్డి, జానకి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యూటీఎఫ్ బలోపేతంలో గడ్డం వెంకటరెడ్డి కృషి చిరస్మరణీయం

<u>కోదాడ ప్రభాతవార్త:</u>

యుటిఎఫ్ బలోపేతంలో గడ్డం వెంకట్ రెడ్డి కృషి చిరస్మరణీయమని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలో నయనగర్‌లో అనారోగ్యంతో మృతి చెందిన యుటిఎఫ్ సీనియర్ నాయకులుచ తెలంగాణ ఆల్ పెన్షనర్స్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం వెంకటరెడ్డి అంత్యక్రియలకు హాజరై మాట్లాడారు. వెంకటరెడ్డి మృతి బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. వెంకటరెడ్డి ఆశయాలను సాధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పౌరస్పందన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు కెఏ మంగా, జిల్లా అధ్యక్షులు



ఆర్.ధనమూర్తి, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు, టాప్రా జిల్లా అధ్యక్షులు సోమయ్య, బంగారయ్య, బిక్షపతి రావు, కోదాడ డివిజన్ ప్రధాన కార్యదర్శి టి.వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## పశుపోషకులకు అవగాహన కల్పించాలి

<u>కోదాడ ప్రభాతవార్త:</u>



లాభసాటి పశుపోషణపై పశుపోషకులకు విస్తృత అవగాహన కల్పించాలని తెలంగాణ గొర్రెలు, మేకల సమాఖ్య మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సుబ్బా రాయుడు పశు వైద్య శాఖ అధికారులకు, సిబ్బందికి సూచించారు. ఆదివారం స్థానిక ప్రాంతీయ పశువైద్యశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పశువుల్లో కృత్రిమ గర్భధారణకు ఆడదూడలకు మాత్రమే జన్మనిచ్చే పశువుల వీర్య నాళకల వాడకంపై పశుపోషకులకు అవగాహన కల్పించాలని, తద్వారా మగ దూడల సంతానం తగ్గి పశుపోషకులకు మంద అభివృద్ధి చెందే ఆడదూడలు మాత్రమే పుడతాయని, మగ దూడల పోషణ భారం తగ్గి లేగ దేఊడలతో పశుపోషణ లాభసాటిగా ఉంటుందని ఆయన పశువైద్య శాఖ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పెంటయ్య, తమ్మారం పశువైద్యాధికారి డాక్టర్ రమేష్ నాయక్, సిబ్బంది రాజు సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఉత్తమ్ సహకారంతో ఎత్తిపోతల మరమ్మతులు

<u>మునగాల ప్రభాతవార్త:</u>



మండల పరిధిలోని తాడువాయి ఎత్తిపోతల పథకం లిఫ్టు పంపుల మరమ్మతులకు రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో రూ.3లక్షల50వేలు మంజూరు చేసి తక్షణమే మరమ్మతు పనులు నిర్వహిస్తున్నట్లు బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొలిశెట్టి బుచ్చి పాపయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాడువాయి ఎత్తిపోతల పథకం మరమతులకు నిధుల కోసం మంత్రికి విన్నవించగా వెంటనే స్పందించి నిధులు మంజూరు చేసి తక్షణహే లిఫ్ట్ మరమతు పనులు చేపట్టి రైతులకు సాగునీరు అందించాలని, తమ ప్రభుత్వం కృషి చేస్తుందని వారు తెలిపారు. లిఫ్ట్ మరమ్మతుల కోసం నిధులు మంజూరు చేయడం పట్ల రాష్ట్ర మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలకు కృతజ్ఞతలు చెప్పారు.




## ఘనంగా బోనాల పండుగ

<u>నడిగూడెం,ఆగష్టు11, ప్రభాతవార్త :</u>



మండలంలోని వల్లాపురం, రామాపురం గ్రామాలలో ఆదివారం బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. బోనాలను ఎత్తుకుని గ్రామవీధుల్లో ఊరేగింపు చేపట్టారు. అనంతరం ముత్యాలమ్మ గుడి వద్ద మొక్కలను సమర్పించుకున్నారు. వర్షాలు బాగా కురవాలని, పంటలు మంచిగా పండాలని, ప్రజలు సుభిక్షంగా ఉండాలని ముత్యాలమ్మను వేడుకున్నారు. కుండలకు బోనాలను ఆకర్షిణీయంగా అలంకరించి గ్రామ వీధుల్లో ప్రదక్షణ చేశారు. కోరిన కోరికలు తీరాలని గ్రామదేవతలను వేడుకున్నారు. ప్రత్యేక పూజలను చేపట్టారు.

## బీసీ కులగణన చేపట్టాలి

<u>నడిగూడెం,ఆగష్టు11, ప్రభాతవార్త :</u>

బీసీ కులగణన వెంటనే చేపట్టాలని సీపీయం సీనియర్ నాయకులు ఏనుగుల వీరాంజనేయులు కోరారు. ఈ నెల 12న బీసీడిమాండ్ డేగా పాటిస్తూ కలెక్టర్ కార్యాలయాల వద్ద ధర్నాను చేపడుతున్నట్లు పేర్కొన్నారు. దేశ జనగణనలో బీసీ కులగణన జరపాలని కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని అన్నారు. రూ.2లక్షల కోట్లతో బీసీల సమగ్ర సంక్షేమానికి అభివృద్ధికి చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీల సంక్షేమానికి నిధులు కేటాయించి ఖర్చు చేయాలన్నారు. బీసీ కులగణన తరువాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలన్నారు.

## ఓపెన్ టెన్త్, ఇంటర్ అడ్మిషన్‌లు ప్రారంభం

<u>నడిగూడెం,ఆగష్టు11, ప్రభాతవార్త :</u>

వివిధ కారణాలతో చదువు మధ్యలో మానేసిన వారికి తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించబడే ఓపెన్ టెన్త్, ఇంటర్ విద్యార్థులకు అడ్మిషన్‌లు ప్రారంభమైనట్లు ప్రధానోపాధ్యాయులు కో.ఆర్డినేటర్ ఎం.శ్రీనివాస్ తెలిపారు. ఆసక్తి ఉన్న వారు అడ్మిషన్‌లు పొంద వచ్చునని అన్నారు. ఈ నెల 8న అడ్మిషన్‌లు ప్రారంభ మయ్యాయని అన్నారు. అడ్మిషన్‌లను పొందగోరే వారు టీసీ, ఆధార్‌కార్డు, కులధృవీకరణ, ఫోటోలు సమర్పించాలన్నారు. ఇంటర్ మీడియట్‌లో అడ్మిషన్ పొందే వారు పదవ తరగతి పాస్‌మెమో, టీసీ, కులధృవీకరణ పత్రం, ఆధార్‌కార్డ్, ఫోటో అందజేసి అడ్మిషన్ పొందవచ్చునని అన్నారు. వివరాలకు నడిగూడెం బాలుర ఉన్నత పాఠశాలలో సంప్రదించాలని అన్నారు.

## వెంకటేశ్వర ఆలయంలో పవిత్రోత్సవాలు

<u>మునగాల ప్రభాతవార్త:</u>

మండల పరిధిలోని బరాఖతు గూడెం వెంకటేశ్వర ఆలయంలో పవిత్రోత్స వాల నిర్వహిస్తున్నట్లు ఆలయ అధ్యక్షుడు పోలిశెట్టి శ్రీనివాస్, ఆలయ అర్చకులు కందాల శ్రీనివాస్ చార్యులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్వయంభు వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం నుండి గురువారం వరకు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి కృపకు పాత్రులు కావాలన్నారు. ఒక్కో రోజు ఒక్కో కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. స్వయంభు వెలసిన వెంకటేశ్వర ఆలయానికి ఉత్తర ద్వారం ద్వారా దర్శించుకోవడం శుభసూచికమన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యానికి గురి కాకుండా ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు.

# ప్రాజెక్టులపై మంత్రికి సిపిఐ వినతిపత్రం




## తక్షణమే పూర్తి చేయాలంటూ వినతులు

డిండి, ఆగస్టు 11,ప్రభాతవార్త

సాగునీటి ప్రాజక్టులపై సమీక్షించేందుకు డిండికి వచ్చి తెలంగాణ రాష్ట్ర సాగునీటి పారుదల శాఖమంత్రి నల్లమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి సిపిఐ నల్లగొండ జిల్లా సమితి ఆధ్వర్యంలో మెమోరాండం అందజేశారు. డిండి ఎత్తిపోతల పథకం డిపిఆర్‌ను ఆమోదించి పూర్తిచేయాలని, ఎస్ఎల్‌బిసి సొరంగం పూర్తికి తగిన నిధులు కేటాయించి నిర్ణీతకాల వ్యవధిలో పూర్తి చేయుట గురించి,నల్లగొండ జిల్లాలో మునుగోడు,దేవరకొండ నియోజకవర్గ కరువు,ఫ్లోరైడ్ పీడిత ప్రాంతాలసాగు, తాగునీరు అందించేందుకు చేపట్టిన పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులో అంతర్భాగమైన డిండి ఎత్తిపోతల పథకం నిర్మాణం చేసి నల్లగొండ జిల్లాల పరిధిలోని సుమారు 3.61 వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు జీవో 107,2015 సంవత్సరంలో విడుదల చేశారన్నారు. నల్లగొండ జిల్లాలోని దేవరకొండ,మునుగోడు నియోజకవర్గాల పరిధిలోని సుమారు 3.41 వేల ఎకరాల ఆయకట్టును స్థిరికరించాలని, దాని క్రింద కొన్ని నిధులు మంజూరు చేసి సింగరాజుపల్లి,గొట్టుముక్కల, చింత పల్లి, కిష్టరాయనిపల్లి శివన్నగూడెం రిజర్వాయర్ల నిర్మాణం జరుగుతున్నాయని. కానీ గత ప్రభుత్వం డిపిఆర్ను ఆమోదించలేదని తెలిపారు. దీనితో ఈ ప్రాజెక్టు విషయమై ప్రజలలో తీవ్ర ఆందోళన నెలకొని ఉందన్నారు. .తమ ప్రభుత్వమైనా వెంటనే పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులలో అంతర్భాగమైన -ఏదుల రిజర్వాయర్ నుండి రోజుకు 0.5 టియంసి చొప్పున 60 రోజులపాటు 30 టియంసి నీటిని తీసుకొనే విధంగా డిపిఆర్ ని ఆమోదించాలని పర్యావరణ అనుమతుల గురించి ప్రభుత్వం వెంటనే లేఖ వ్రాసి త్వరగా పనులు ప్రారంభించి పూర్తి చేయుటకు తగిన నిధులు కేటాయించాలని కోరారు.నల్లగొండ జిల్లాలో సుమారు 3.20 వేల ఎకరాలకు సాగునీరు, వందల గ్రామాలకు సాగునీరు ఇచ్చే శ్రీశైలం సొరంగం పనులు 19 సంవత్సరాల క్రింత 1925 కోట్ల అంచనా వ్యయంతో




ప్రారంభమైన పనులు నేటికి 4658 కోట్ల అంచనా వ్యయానికి చేరిందన్నారు. ఇంకా 9.5 కి.మీ సొరంగం తవ్వాల్సి ఉందని.బడ్జెట్లో కేటాయించిన రూ. 800 కోట్లు సరిపోవని ఎక్కువ నిధులు ఇచ్చి పూర్తికి కాలపరిమితి నిర్ణయించి పర్యవేక్షణ కమిటిని వేయాలని కోరారు.గత ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో నల్లగొండ జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టుల విషయంలో తీవ్ర నిర్లక్షం చేయటం మూలాన నల్లగొండ జిల్లాకు తీవ్ర నష్టం జరిగింది. ఈ ప్రభుత్వం హయాంలోనైనా ఫ్లోరైడ్ పీడిత,కరువుకాటకాలతో ఉన్న నల్లగొండ జిల్లాను సస్యశామలం చేయడానికి డిండి ఎత్తిపోతల పథకం, శ్రీశైలం సొరంగమార్గాన్ని తక్షణమే పూర్తిచేయాలని మం త్రికి అందజేసిన వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నల్గొండ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం,జిల్లా కార్యవర్గ సభ్యులు బొడ్డుపల్లి వెంకటరమణ,జిల్లా సమితి సభ్యులు తూం బుచ్చిరెడ్డి,జిల్లా రైతు సంఘం అధ్యక్షులు ఓట మైనొద్దీన్ ,సిపిఐ డిండి మండలం సహాయ కార్యదర్శి బొల్లె శైలేష్, ఎనమల్ల నవీన్, లక్ష్మారెడ్డి,నాగవరం వెంకటేశ్వర్ రావు,పల్లా రంగారెడ్డి,కాటం గోవర్ధన్, మాజీ సర్పంచ్ యాదయ్య,ఎల్లయ్య, ఎలిమినేటి హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రావణమాస బోనాల జాతర ఉత్సవాలు..

నల్లగొండ అర్బన్, ఆగస్టు 11,ప్రభాతవార్త





పట్టణంలోని రామగిరి శ్రీ ముత్యాలమ్మ తల్లి దేవస్థానంలో శ్రావణమాస బోనాల జాతర అమ్మవారి ఉత్సవ మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈసందర్భంగా ఆలయ అర్చకులు ఏలిజాల అంజయ్య మాట్లాడుతూ శ్రావణ మాసంలో అమ్మవారి ఉత్సవ మహోత్సవం నెలరోజులపాటు కనుల పండుగగా నిర్వహించబడుతుందని గణపతి పూజ పుణ్యవచనం నవకల అమ్మవారి అభిషేకం నిర్వహించబడుతుందని, ముత్యాలమ్మగా, రేణుక ఎల్లమ్మగా,మహంకాళి మాతగా అవతరించి భక్తుల కోరికలు తీర్చేముత్యాలమ్మ వారిఆలయంలో భక్తుల కొంగుబంగారంగా బోనాలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జ్యోతి,పవన్, కళావతి, శివ, రాజు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.

# నోటు బుక్కుల పంపిణీ



నల్లగొండ అర్బన్, ఆగస్టు 11,ప్రభాతవార్త

నల్గొండ జిల్లా కేంద్రంలోని మాన్యం చెలకలో బహదూర్ ఖాన్ కమ్యూనిటీ హాల్లో అఖమట్ ఖానా కమిటీ ఆధ్వర్యంలో సుమారు 170 మంది ఉర్దూ మీడియం స్కూల్ నిరుపేద విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నల్లగొండ పట్టణ అధ్యక్షులు గుమ్మల మోహన్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ బహదూర్ ఖాన్ అఖమాట్ ఖానా కమిటీ వారు నిర్వహించిన ఈ కార్యక్రమం ఎంతోమంది నిరుపేద విద్యార్థులకు చేయూత అందించినట్టు అవుతుందని. కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి ట్రస్టు ద్వారా బహదూర్‌ఖాన్ ఆధ్వర్యంలో రాబోవు రోజుల్లో కులమతాలకు అతీతంగా తక్కువ ఫీజులతో బహదూర్ ఖాన్ స్కూల్ స్థాపించడానికి మంత్రిగారితో చర్చించి ప్రభుత్వ స్థలం వచ్చే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ఎంబిబిఎస్ ఐఐటి గవర్నమెంట్ సీటు పొందిన విద్యార్థులకు ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ ద్వారా పూర్తి ఫీజులు చెల్లిస్తామని తెలిపారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ రాబోవు రోజుల్లో నోట్ బుక్స్ ఉపయోగించుకొని విద్యార్థులు మంచి విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని రాబోయే తరాలకి ఆదర్శంగా ఉండాలని తెలిపారు. అనంతరం నోట్ బుక్స్ పంపిణీ చేశారు .బహదూర్ ఖాన్ కమిటీ ప్రెసిడెంట్ మాట్లాడుతూ 1944 నుండి అకామత్ ఖాన్ బహదూర్ ఖాన్ కమిటీ ఆధ్వర్యంలో నిరుపేద ముస్లిం మైనారిటీ విద్యార్థులకు పుస్తకాల పంపిణీ చేస్తూ స్కాలర్షిప్ల ఏర్పాటు కొరకు నిరుపేద ప్రజలకు సహకరిస్తూ ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఈ కమిటీ నుంచి ఎందరో విద్యార్థులు సహాయాలు పొంది ఉన్నత స్థాయికి ఎందరో విద్యార్థులు చేరుకున్నారని ఇప్పుడు ఇక్కడి నుంచి నోట్ బుక్స్ పొందిన ప్రతి ఒక్క విద్యార్థి మంచి విద్యను అభ్యసించి రాబోవు తరాలకు నిదర్శనంగా ఉండి ఉన్నత స్థాయికి ఎదగాలని దీవించారు.బహదూర్ ఖాన్ కమిటీ స్కూల్ ఏర్పాటు కొరకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సానుకూలంగా ఉన్నారని గుమ్మల మోహన్ రెడ్డి తెలపడం ఎంతో సంతోషదాయకమని స్కూల్ ఏర్పాటు అనంతరం నిరుపేద విద్యార్థులకు ఎంతో లాభం చేకూరుతుందని కుల మతాలకు అతీతంగా విజ్ఞానవేత్తలను ఉన్నత శిఖరాలకు చేర్చడమే బహదూర్ ఖాన్ కమిటీ ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. కార్యక్రమంలో బహదూర్ఖాన్ కమిటీ ప్రెసిడెంట్ మొహమ్మద్ ఝూహేద్ హుస్సేన్, సెక్రెటరీ డాక్టర్ ముంతాజ్ ఖురేషి, ట్రెజరర్ మొహమ్మద్ కలీం, జాయింట్ సెక్రటరీ షఫి నవాస్ ఖాన్, ప్రెసిడెంట్ షాహిద్ అహ్మద్, ఈసి మెంబర్ మౌజామ్ హుస్సేన్, ఎంఎం వాసిక్ (అడ్వకేట్),నుసురత్ ఖాన్ పాల్గొన్నారు.

## వార్త ప్రత్యేక సంచికను ఆవిష్కరించిన సిఐ కొండల్‌రెడ్డి

కట్టంగూర్,ఆగస్టు 11,ప్రభాతవార్త



సమాజాభివృద్ధిలో తమవంతుపాత్రను పోషిస్తూ జర్నలిజంలో వృత్తి విలువలను కాపాడేపత్రిక వార్త దినపత్రి అని శాలిగౌరారం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కె.కొండల్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం కట్టంగూర్ పోలీస్‌స్టేషన్‌లో ప్రజల అండగా 28 ఏళ్ల పండగ జరుపుకుంటున్న శుభ సందర్భంలో వార్త జాతీయ దినపత్రిక ప్రచురించిన ఉమ్మడి నల్లగొండ జిల్లా చరిత్ర ప్రత్యేక కథనాల సంచికను సిఐ కె.కొండల్‌రెడ్డి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో సబ్ ఇన్‌స్పెక్టర్ నన్నెపంగ శ్రీను,హెడ్ కానిస్టేబుల్ మునాస సత్యనారాయణ, కానిస్టేబుళ్లు గంట శంకర్, దుర్గా ప్రసాద్, బండారు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు నకిరేకల్‌లో సిఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

కట్టంగూర్, ఆగస్టు 11,ప్రభావార్త

ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన మండలానికి సంబంధించిన లబ్దిదారుల చెక్కులను సోమవారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పంపిణీ చేయనున్నట్లు కట్టంగూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్యగౌడ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. నకిరేకల్ పట్టణంలోని పన్నాలగూడెంలో గల ఎమ్మెల్యే కా ్యంపు కార్యాలయం నందు చెక్కుల పంపిణీ ఎమ్మెల్యే వీరేశం చేతులమీదుగా జరుగుతుందని, కావున లబ్ధిదారులు సకాలంలో హాజరుకావాల్సిందిగా పెద్ది సుక్కయ్యగౌడ్ కోరారు.

## సాగునీటిని సద్వినియోగం చేసుకోవాలి

మునగాల ప్రభాతవార్త:



సాగునీటిని సద్వినియోగం చేసుకోవాలని కృష్ణానగర్ మాజీ సర్పంచ్ వీరంరెడ్డి లింగారెడ్డి అన్నారు. మండల పరిధిలోని కృష్ణానగర్ ఆర్ 9 లిఫ్ట్ నీటిని విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రైతులు నీటిని వృధా కాకుండా చూసుకోవాలన్నారు. లిఫ్ట్ నిర్వహణకు ప్రతి రైతు సహకరించాలన్నారు. లిఫ్ట్‌లో సిబ్బందిని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో లిఫ్ట్ ఆపరేటర్ దేవరం శ్రీనివాస్ రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# చర్లగూడెం రిజర్వాయర్ తక్షణమే పూర్తి చేయాలి

## ..నెల్లికంటి సత్యం




**మర్రిగూడ,11ఆగష్టు,ప్రభాతవార్త:** కరువు ,ఫ్లోరైడ్ పీడిత ప్రాంతమైన మునుగోడు దేవరకొండ నియోజకవర్గాల సాగు తాగు నీరు అందించే దిండి ఎత్తిపోతల పథకాన్ని ,దాని కింద ఉన్న చర్లగూడెం రిజర్వాయర్లను వెంటనే పూర్తి చేయాలని ,భూనిర్వాసితులకు నష్ట పరిహారం అందించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం సిపిఐ మర్రిగూడ మండల నిర్మాణ కౌన్సిల్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ దశాబ్దాల కాలం తరబడి కరువుతో అలమటిస్తూ సాగు తాగు నీరు లేక ఈ ప్రాంత ప్రజలు వలసలు పోతున్నారని,రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి త్వరగా పూర్తి చేయాలని,నిర్వాసితులకు నష్ట పరిహారం అందించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశానికి మండల సహాయ కార్యదర్శి బూడిద సురేష్ అధ్యక్షత వహించగా,కార్యక్రమంలో కార్యదర్శి ఈదుల భిక్షంరెడ్డి,తెలంగాణ ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి చెల్లం పాండు రంగారావు, మండల కార్యవర్గ సభ్యులు బుర్ర శేఖర్, ఆకుల రఘు మయ్య, ఎరుకల నిరంజన్, కళ్యాణ్ యాదగిరిరెడ్డి,కొండ్రెడ్డి గిరి,ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి ఇసుకల మహేందర్, ఆకుల వెంకటరామ్,అయితపక్క హరి, అంజయ్య కొట్టం మల్లేష్, అయితగోని వెంకటయ్య,తదితరులు పాల్గొన్నారు.

# నాగిళ్ల శంకర్‌కు లెజెండరీ అవార్డు

**చండూరు,11ఆగష్టు,ప్రభాతవార్త:**



76వ స్వతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రముఖ సేవా సంస్థ అయిన అభిలాష్ హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో భారత మాజి ప్రధాని రాజీవ్ గాంధీ, స్వాతంత్ర్య సమరయోధులు అల్లూరి సీతారామరాజు స్మారక దినోత్సవాన్ని పురస్కరించుకుని పలు రంగాలలో సేవలు అందించిన ప్రతిభావంతులకు లెజండరీ అవార్డులను అందజేయడం జరిగింది.ఇందులో భాగంగా చాకలి ఐలమ్మ సంఘం ఫౌండర్ చైర్మన్,కవి,రచయిత నాగిళ్ల శంకర్ ఈ అవార్డును అందుకున్నారు.కలం ఐదారి సాహిత్య రంగంలో వారి కృషిని సాహిత్యం ద్వారా ప్రజల్లో చైతన్యం కలిగిస్తూ మార్పుకోసం మరో సామాజికంగా వారు చేస్తున్న సేవలను గుర్తించి రాజీవ్ గాంధీ లెజండరీ అవార్డు శనివారం హైద్రాబాద్‌లోని రవీంద్రభారతిలో ప్రముఖ విశిష్ట అతిథులు,బిసి కమీషన్ చైర్మన్ వకలాభరణం కృష్ణమోహన్ చేతులమీదుగా ప్రధానం చేశారు. ఈ అవార్డుకు ఎంపిక చేసినందుకు ఫౌండర్ ప్రెసిడెంట్ అభిలాష్ హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ చైర్మన్ డాక్టర్ సరోజనమ్మకు ఈ సందర్భంగా నాగిళ్ల శంకర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కవిగా, రచయితగా సాహిత్య రంగంలో తానుచేసిన కృషిని గుర్తించి రాజీవ్ గాంధీ లెజండరీ అవార్డు ప్రకటించడంపట్ల సంతోషం వ్యక్తం చేశారు.త్వరలోనే తెలంగాణతల్లి వీరనారి, సాయుధ రైతాంగపోరాట యోధురాలుపై కొత్త పాట రాబోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలోమక్తల్ ఎమ్మెల్యే వి.శ్రీహరి, దైవజ్ఞశర్మ, ఖాదర్ పాషా,యోగేష్,విజిత, సింగర్ సోమన్న, పద్మ, సినీనటి, నటులు, సంస్థ ప్రతినిథులు అవార్డు ప్రధానోత్సవంలో పాల్గొన్నారు.

# మేడారం నిర్లక్ష్య నీడలో ప్రతిపాదనలు ...?

**శాశ్విత పనులు ... మీ జాడెక్కడ .. కాగితాల పైనేనా ?**
**మూడు దఫాలుగా సమీక్షలు నిర్వహించినా గాలికి వదిలిన వైనం**
**రెండవ దఫా సమీక్షలో మంత్రి సీతక్క సైతం హెచ్చరించెను**
**ఆచూకిలేని విధంగా అధికారుల ప్రణాళికలు**
**అధికారులకు అలవాటే కదా ..**
**జాతర వచ్చాకే ప్రతిపాదనలు పంపడం**



**మేడారం, ఆగస్టు 11, ప్రభాతవార్త:** మేడారంపై అధికారుల నిర్లక్ష్యపు నీడలు వీడడటం లేదనే ఆరోపణలు వస్తున్నాయి. ఆరు నెలల ముందుగానే పనులకు ప్రతిపాదనలు పంపించాలని అప్పుడే నిధులు మంజూరు అవుతాయి. తొందరగా పనులు చేపడతారు. ఆ దిశగా ప్రభుత్వం పదే పదే పురమాయిస్తుంది. జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ రెండు దఫాలుగా మేడారంను సందర్శించిన విషయం తెలిసిందే. శాశ్వత పనులు ఎక్కడెక్కడ చేపట్టాల్సి ఉంది. జాతర ప రిసరాలు, దేవతల గద్దెల చుట్టూ, వనం రోడ్డు ఏరియాలో పర్యటించి గుర్తించారు ఈ పనుల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాల్సిందగా ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. నిర్లక్ష్యం వహిస్తే బావుండదని హెచ్చరించారు. సమీక్షలో 9 శాఖల అధికారులు తలలు ఊపారు. సమీక్షలో మంత్రి చెప్పిన మాటలను ఈ చెవితో విని ఆ చెవితో వదిలారనే ఆరోపణలు వస్తున్నాయి. ఇప్పటికీ ప్రతిపాదనలు కార్యరూపం దాల్చలేదు.

**ఒకే ఏరియాలో ఏళ్ల తరబడి ఉంటే దేశ ముదిర్లే .....**

ఆయాశాఖల్లో పని చేస్తున్న అధికారులు ఒకే ఏరియాల్లో ఏళ్ల తరబడి విధులు నిర్వహిస్తున్నారు. ఈ విధంగా ఉంటే దేశ ముదుర్లు అవుతున్నారు. మంత్రి ఆదేశించినా వినపడదు. కలెక్టర్ చెప్పిన మరుసటి రోజు చూద్దాంలే అనే విధంగా వ్యవహరిస్తున్నారు. ప్రతి శాఖలో చాలా కాలంగా పని చేస్తున్న అధికారులు ఉన్నారు. ఇలాంటి ఆ దేశాలు విని, వినీ ఉన్నారు. తలలో పేలు కొరికిన చందంగా వ్యవహరిస్తున్నారు. ఆదివారం భక్తులు లక్షల్లో వస్తున్నారు. జంపన్నవాగులో ఇటు రెండు, అటు రెండు నల్లాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ గత ఆదివారం ఆదేశించారు. ఏది ఎక్కడ పెట్టకపోయినా వాగులలో స్నానాలు చేసేందుకు భక్తులు ఇబ్బందులు పడుతున్నారు.


**కానరారి ఆలయ ఆవరణలో పనులు :**

ఆలయ ఆవరణలో కొన్ని పనులు మరమ్మతులు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఆలయ ఈవోతో పాటు పూజారులు సూచించిన విధంగా కొబ్బరికాయలు కొట్టే గిల్ పాడైంది. భక్తులకు తాగునీరు ఏర్పాటు, వర్షం కురిస్తే భక్తులు తడకుండా గద్దెలపై పూర్తిగా బరకాలు వేయించాలన్నారు. ఎండోమెంట్ చేపట్టేవి చిలకలగుట్ట గేటు నుండి గుట్టకు వెళ్లేందుకు దారి ఉండాలన్నారు. ఇప్పటికి ఏ పనులు కార్యరూపం దాల్చలేదు. మళ్లీ వచ్చినా ఇంజనీరింగ్ అధికారులకు చెప్పిన దాఖలాల్లేవు. పనులు చెప్పడమే తప్ప చేసిందేమీ లేదు.

# బీమాపై డ్వాక్రా మహిళలకు అవగాహన సదస్సు

**బచ్చన్నపేట, ఆగస్టు 11 ప్రభాతవార్త :** మహిళా సంఘాలకు రుణాలిస్తూ ఆర్థికంగా సాధికారత సాధించేలా ప్రభుత్వం ప్రోత్సహిస్తూనే నారీమణుల కోసం బీమా పథకాన్ని అమల్లోకి తెచ్చింది. ఉచితంగా రుణబీమా, ప్రమాద బీమా కల్పిస్తోంది. సంఘంలో రుణంపొందిన మహిళ అనుకోకుండా మరణిస్తే కుటుంబ సభ్యులపై ఆర్థికభారం పడకుండా బీమా ఆదుకుంటుంది. వీటిని 18నుంచి 60ఏళ్ల లోపు వారికి అమలుచేస్తారు. ప్రభుత్వమే సంబంధిత ప్రీమియం డబ్బులు చెల్లిస్తుంది. సంఘంలో సభ్యురాలైతే ఈ బీమా పథకానికి అర్హులు. మహిళ చనిపోతే కుటుంబ సభ్యులు తగిన ఆధారాలను సంబంధిత కార్యాలయంలో సమర్పిస్తే రూ.10లక్షలు అందిస్తారు. పొదుపు మొత్తం క్రమం తప్పకుండా చెల్లించి ఉండాలి. డ్వాక్రా మహిళా సంఘాల గ్రూపు సభ్యులకు ఇదొక వరంలా ఉపయోగపడుతుందని డీఆర్‌డీఏ అధికారులు వెల్లడించారు.

## మునుగోడు వార్త



# ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులుగా గ్యార యాదగిరి



**మర్రిగూడ,11ఆగష్టు,ప్రభాతవార్త:** భారతీయ జనతాపార్టీ ఎస్సీ మోర్చా నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులుగా మర్రిగూడ మండలానికి చెందిన గ్యార యాదగిరి నియమితులయ్యారు.గతంలో వివిద బాధ్యతలను నిర్వహించిన యాదగిరి పార్టీ అభివృద్ధికై నిరంతరం పని చేస్తూ ఉండటంతో జిల్లా కమిటిలోకి తీసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమించిన జిల్లా అధ్యక్షులు పెరిక మునికుమార్‌కు,తన నియామకానికి సహకరించిన రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి,బిజెపి జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్‌రెడ్డికి ,రాష్ట్ర నాయకులు పోతెపాక సాంబయ్య,కిసాన్ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి యాస అమరేందర్‌రెడ్డి, ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు పిట్టల శ్రీనివాస్,గ్యార గోపాల్‌కు, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# రాజగోపాల్‌రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి



**మర్రిగూడ,11ఆగష్టు,ప్రభాతవార్త:** రాష్ట్రంలో నల్లగొండ జిల్లాలోని మునుగోడు నియోజకవర్గం అత్యంత వెనుకబడిన ప్రాంతమని,ఫ్లోరైడ్ పీడిత ప్రాంతమని దశాబ్దాలుగా ఈ నియోజకవర్గ ప్రజల జీవితాలు ప్రశ్నర్థకంగా మారిందని ఈ ప్రాంతం సాగు,తాగు నీరు అంది సుభిక్షంగా ఉండాలన్నా,అభివృద్ధి చెందాలన్నా కాంగ్రెస్ పార్టీ ,కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికే సాధ్యమని ఫ్లోరోసిస్ విముక్తి పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్ కంచుకట్ల సుభాష్ అన్నారు.జరగబోయే క్యాబినెట్ విస్తరణలో రాజగోపాల్‌రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని తెలంగాణ ఫ్లోరోసిస్ విముక్తి పోరాట సమితి తరుపున ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.అప్పుడే ప్రాజెక్టు పనులు యుద్ధ ప్రాతిపదికన జరుగుతాయని, ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# మాదిగల దండోరా విజయవంతం చేయాలి



**మర్రిగూడ,11ఆగష్టు,ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణ సాధించి ఢిల్లీ నుండి హైద్రాబాద్‌కు వస్తున్న సామాజిక ఉద్యమనేత మంద కృష్ణ మాదిగకు స్వాగతం పలికేందుకు ఈ నెల 13న మాదిగల విజయ దండోరా నిర్వహిస్తున్నట్లు ఎమ్మార్పిఎస్ రాష్ట్ర నాయకులు జిల్లా తిరుమలేష్ మాదిగ తెలిపారు,గత 30 ఏళ్ల మాదిగల చిరకాల స్వప్నం సాధించారని, విజయోత్సవంతో వస్తున్న ఆయనకు ఘన స్వాగతం పలకాలని మాదిగలను కోరారు.ఈ సందర్భంగా అధిక సంఖ్యలో హైద్రాబాద్‌కు తరలి రావాలని పిలుపునిచ్చారు.

# ఘనంగా బోనాల పండుగ

**అశ్వాపురం,ఆగస్టు10,ప్రభాతవార్త.** మండలంలోని మొండికుంట మల్లెలమడుగు రామచంద్రాపురం ఆనందాపురం మిట్టగూడెం జగ్గారం గ్రామాలలో మహిళలు ఆదివారం బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామదేవతలైన బొడ్రాయి ముత్యాలమ్మకు మొక్కులు చెల్లించుకొని బోనాలు సమర్పించారు.గ్రామాలు పాడిపంటలతో తులతూగాలని ప్రజలు కుటుంబసభ్యులు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరుకుంటూ మొక్కులు చెల్లించుకున్నారు.ఈ వేడుకలలో మహిళలు చిన్నారులు గ్రామస్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# సిఎం రేవంత్‌రెడ్డి రైతు సభను జయప్రదం చేయాలి : అలుగుబెల్లి

*కేతేపల్లి, ఆగస్టు 11, ప్రభాతవార్త:*

ఈనెల 15న ఖమ్మం జిల్లా వైరా శాంతినగర్ సమీపంలో గురువారం జరిగే సిఎం రేవంత్‌రెడ్డి రైతు సభకు భారీ ఎత్తున రైతులు పాల్గొని విజయవంతం చేయాలని రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ కోఆర్డినేటర్ అలుగుబెల్లి మహేందర్‌రెడ్డి పత్రికాసమావేశంలో తెలియజేశారుర. వైరా వేదికగా తలపెట్టిన సిఎం పర్యటనలో భాగంగా రెండు లక్షల రుణమాఫీ చెక్కులను రైతులకు పంపిణీ చేస్తారు. స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా నిర్మాణంలో ఉన్న సీతారామ ప్రాజెక్టు లింక్ కెనాల్ మూడు పంపు హౌస్‌లను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభిస్తూ గోదావరి జలాలను వైరాకు తీసుకొచ్చే అంశంపై ప్రకటన చేయనున్నారు. ఈ సభకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కతో పాటు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, పౌరసరఫరాల నీటిపారుదల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్‌రెడ్డి, రెవిన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తదితర రాష్ట్ర ముఖ్య మంత్రులు పాల్గొంటారు. ఇట్టి వైరా సభకు భారీ ఎత్తున రైతులతో పాటు



కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు వివిధ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొంటారని తెలియజేసినారు. ఇట్టి కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు జటంగి వెంకటనర్సయ్య యాదవ్, కేతేపల్లి మండల నాయకులు భీరం జాన్‌రెడ్డి, అలుగుబెల్లి జోగి రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు భయ్యా ముత్తయ్య, అక్కెనపల్లి నాగయ్య పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

*చిట్యాలరూరల్, ఆగస్టు 11, ప్రభాతవార్త*



అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజురైన ఆర్థిక సహాయాన్ని(చెక్కులు) నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదివారం పంపిణీ చేశారు. నకిరేకల్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామానికి చెందిన గుజ్జరి యాదగిరికి రూ.28వేలు, పొట్లపల్లి మౌనికకు రూ. 19వేలు, బడే యాదగిరికి రూ.27వేలు,ఒర్సు పద్మకు రూ.60వేలు,పొట్లపల్లి సుప్రియకు రూ.28వేల 500ల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే లబ్ధిదారులకు అందజేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వేలాది మంది పేద, మధ్య తరగతి ప్రజలకు సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక చేయూతనందించడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గంలో వేలాది మంది పేదలకు వైద్య సేవల కోసం సీఎం సహాయనిధి ద్వారా చెక్కులు అందించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కాటం వెంకటేశం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనరసింహ, గ్రామశాఖ అధ్యక్షుడు నీలకంఠం లింగస్వామి నాయకులు శిరసు ప్రభాకర్, పొట్లపల్లి ఆంజనేయులు పాల్గొన్నారు.

# విలువలతో కూడిన వ్యాపారస్తులు ఆర్యవైశ్యులు

*నార్కట్‌పల్లి, ఆగస్టు 11 ప్రభాతవార్త*



సమాజ సేవ అయినా, వ్యాపారమయినా అంకిత భావంతో నిబద్ధతతో మోసం చేయకుండా విలువలతో కూడిన వ్యాపారం చేయడం ఆర్యవైశ్యుల లక్షణం, ఆ రంగంలో వారికెవరూ సాటిరాలేరని నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం అన్నారు.ఆదివారం పట్టణ కేంద్రానికి చెందిన పసునూరి శ్రీనివాస్ నూతనంగా ఏర్పాటు చేసిన గిఫ్ట్ ఆర్టికల్స్ షాపునను ఆయన మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్యతో కలిసి ప్రారంభించి మాట్లాడారు.వారు ఇదే విధంగా వ్యాపారం చేస్తూ నిరంతరం అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.అనంతరం పట్టణ కేంద్రానికి చెందిన విజయ్ నూతనంగ ఆఏర్పాటు చేసిన సంజనాస్ న్యూట్రీషన్ సెంటర్‌ను ప్రారంభించారు.కార్యక్రమంలో మాజి జడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య, జిల్లా కాంగ్రెస్ నాయకులు వడ్డె భూపాల్ రెడ్డి, శిగ విష్ణు, సట్టు సత్తయ్య, వేముల నరసింహ, పట్టణ అధ్యక్షుడు జెరిపోతుల భరత్, నారేశ్వర్ రావు, ప్రజ్ఞాపురం సత్యనారాయణ, బొడిగె స్వామి, సూర అశోక్, సంపత్ మేడి, నవీన్ , జిల్లా చిన్నా, మంద శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

# యువత మరియు విద్యార్థుల్లో వ్యక్తిత్వవికాసానికి కృషి

*నార్కట్‌పల్లి, ఆగస్టు 11 ప్రభాతవార్త*

నిరంతరం పోటీ ప్రపంచంలో అందరికన్నా ముందు నిలవాలన్నా అందరిలో ఒకరిగా కాకుండా ఒక ప్రత్యేకమైన గుర్తింపు రావాలన్నా వ్యక్తిత్వ వికాసం ఎంతో ఆవసరం.నేటి సమాజంలో ఆ అవసరాన్ని తీర్చేందుకు కృషి చేస్తున్న ఇంపాక్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 30 మంది సభ్యులకు ట్రైన్ ది ట్రైనర్ వర్క్‌షాపును శని ఆదివారాలలో నల్లగొండలో నిర్వహించారు. శనివారం జిల్లా డిఎస్‌పి శివరాం రెడ్డి చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన శిక్షణ కార్యక్రమం ఆదివారం ముగిసింది.ముగింపు కార్యక్రమం సందర్భంగా శిక్షణ పొందిన వారికి నిజామాబాద్ టిజిఎస్ ఆర్‌టిసి ఆర్ ఎం సరస్వతి వారికి శిక్షణ ధృవపత్రాలను అందజేశారు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో రీజియన్ ప్రెసిడెంట్ నూనె సుదర్శన్, సీనియర్ లాయర్ లొడంగి గోవర్ధన్, రీజియన్ డైరెక్టర్ సరిత, ఇంపాక్ట్ సభ్యులు అంజిరెడ్డి, రవి, సాయి, ఆనంద్, జహంగీర్, హర్షిత తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా బోనాల ఉత్సవాలు

*నార్కట్‌పల్లి, ఆగస్టు 11 ప్రభాతవార్త*

శ్రావణ మాసంలో నిర్వహించే బోనాల ఉత్సవాలలె భాగంగా ఆదివారం మండలంలోని కొండపాకగూడెం గ్రామంలో యాదవుల ఆధ్వర్యంలో పెద్దమ్మ బోనాలు ఎంతో ఘనంగా నిర్వహించారు.బోనాలు ఉత్సవాలలో చిన్నా పెద్ద ప్రతి ఒక్కరూ ఎంతో ఉత్సాహంతో పాల్గొన్నారు.గ్రామంమంతా ఒకేసారి పోతురాజుల విన్యాసాలు, డప్పు సన్నాయిలు డీజేలతో సంబరంగా సాగాయి బోనాల ఉత్సవాలు.పెద్దమ్మ తల్లికి బోనాలు సమర్పించి భక్తులు తమ మెక్కులను తీర్చుకున్నారు.ఊరంతా సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని మొక్కుకున్నారు. గ్రామ మాజి సర్పంచ్ కొమ్మనబోయిన మల్లేష్ మరియు గ్రామ పెద్దల ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల ఉత్సవాలలో గ్రామస్థులు కుటుంబ సమేతంగా భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.






# కొండవీటి ఆరోగ్య మేరీ ప్రథమ వర్ధంతి నివాళులు

*కేతేపల్లి, ఆగస్టు 11, ప్రభాతవార్త:*



కేతేపల్లి మండలం భీమారం గ్రామంలోని మాజీ వార్డు సభ్యురాలు కీ.శే. కొండవీటి ఆరోగ్య మేరీ ప్రథమ వర్ధంతిలో కేతేపల్లి మండల మాజీ ఎంపిపి బడుగుల శ్రీనివాస్ యాదవ్ పాల్గొని నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కొండవీటి మెల్కి రాజ్, కేతేపల్లి మండల మైనార్టీ ఉపాధ్యక్షులు సయ్యద్ ఫరీద్, చిమట రవి, లింగయ్య సైదులు, నర్సయ్య, సైదులు, పెద్ద లింగయ్య, ఎల్లయ్య, అఫ్జల్, నయీమ్, కృష్ణ, కోటలింగమ్, నాగార్జున, శ్రవణ్‌కుమార్, బాల, నాగరాజు, బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ కంఠమహేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి

*కేతేపల్లి, ఆగస్టు 11, ప్రభాతవార్త:*



కేతేపల్లి మండలం కొండకిందిగూడెం గ్రామంలో నిర్వహించిన శ్రీశ్రీశ్రీ కంఠమహేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం ఆదివారం జరిగినది. ఇట్టి కార్యక్రమానికి నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య శ్రీ కంఠమహేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవానికి హాజరై పూజలో పాల్గొన్నారు.

# లింగస్వామికి నివాళులు అర్పించిన మాజి ఎంపిపి

*నార్కట్‌పల్లి, ఆగస్టు 11 ప్రభాతవార్త*



మండలంలోని నెమ్మాని గ్రామానికి చెందిన పబ్బు లింగస్వామి రోడ్డ ప్రమాదంలో మృతి చెందారు.మాజి ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి ఆయన మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# పొదుపు రుణ అవకాశాలను వినియోగించుకోవాలి

హాలియా, ప్రభాతవార్త, ఆగస్టు 11:

నల్లగొండ జిల్లా ప్రజలు లోన్ యాప్స్, ప్రైవేటు ఫైనాన్స్‌లను , వడ్డీ వ్యాపారం ఆశ్రయించి నష్టపోకూడదని గవర్నమెంట్ ద్వారా గుర్తింపు పొందిన మాక్స్ సొసైటీ నందు సభ్యత్వ తీసుకొని పొదుపు రుణ అవకాశాలను వినియోగించుకోవాలని తెలంగాణ రాష్ట్ర కోఆపరేటివ్ యూనియన్ హైదరాబాద్ ప్రిన్సిపాల్ డాక్టర్ భూక్యా వెంకన్న అన్నారు. ఆదివారం హాలియాలో శ్రీ కృష్ణ మ్యూచువల్ ఎయిడెడ్ థ్రిఫ్ట్ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ అండ్ ఎఫ్‌పీ బ్యాంకును ప్రారంభించి మాట్లాడారు. వ్యాపార అభివృద్ధి మానవ వనరుల సమీకరణ, ఫైనాన్స్ బ్యాంకులతో పోటీగా ఎదగడం, భవిష్యత్‌లో వ్యూహాత్మక మార్కెట్ రికవరీ బ్రాంచ్‌ల విస్తరణ ఎంప్లా యిస్‌కు ఖాతాదారులకు మెరుగైన కమ్యూనికేషన్ మొదలగు అంశములపై తెలియజేశారు. హాలియా పట్టణంలో, అన్ని గ్రామాలలో ఫినో పేమెంట్ బ్యాంక్ , మినీ బ్యాంక్ ద్వారా ఎన్‌పీసీఐ సేవలు అందుబాటులో



ఉన్నాయన్నారు. కార్యక్రమంలో ఫినో పేమెంట్ బ్యాంక్ తెలంగాణ రీజనల్ హెడ్ ఎస్.కె. అబ్దుల్ హమీద్, సొసైటీ మేనేజింగ్ డైరెక్టర్ సోమనబోయిన శ్రీశైలం యాదవ్, డైరెక్టర్ భూతం చంద్రశేఖర్, మేనేజర్ సొసైటీ సిబ్బంది, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పక్కా ప్రణాళికతో ముందుకు

**మొదటి పేజీ తరువాయి :**

జిల్లా పాలన అధికారిపై అభినందనలు వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజానీకం జిల్లా కేంద్రంలో నిర్వహించే ప్రజా వాణి కార్యక్రమంలో సమస్యల పరిష్కారం కోసం ఆవేదనలను స్వయంగా ఆలకించడంతో పాటు సమస్యకు పరిష్కారాన్ని చూపు తుండడంతో సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా



నిర్వహిస్తున్న ఆరు గ్యారెంటీ స్కీం అమలులో భాగంగా ఇటీవల గృహజ్యోతి, మహాలక్ష్మి పథకానికి శ్రీకారం చుడితే సాంకేతిక సమస్యలు తొడవ్వడంతో వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరించేలా జిల్లా కలెక్టర్ మండల కేంద్రాల్లో ప్రజాపాలన సేవా కేంద్రాలను నిర్వహిస్తున్నారు. ఈ కేంద్రాల్లో లబ్ధిదారులు అడిగే సమస్యలకు నివృత్తి చేయడంలో నిర్లక్ష్యం చూపితే బాధ్యులు ఏ స్థాయిలో ఉన్నా ఉపేక్షించకుండా శాఖాపరమైన చర్యలకు శ్రీకారం చుడుతున్నారు. కలెక్టరేట్ కార్యాలయానికి వచ్చి ప్రజా పాలనలో తమకు ప్రయోజనం కలుగకుండా పోయిందని నిలువ నీడ లేని నిరుపేదలు తన ముందు వెలుబుచ్చిన ఆవేదనలను తక్షణమే పరిష్క రించేలా ఈ నెల 2న కలెక్టరేట్ కార్యాలయంలో ప్రత్యేక ప్రజాపాలన సేవా కేంద్రాన్ని ఏర్పాటు చేయించారు.

**-ఆకస్మిక తనిఖీలు**

మారుమూల గ్రామీణ ప్రాంతాల్లోని పల్లె ప్రజానీకానికి మెరుగైన సేవలు



అందించే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను, తహసిల్దార్ కార్యాలయాలను ఆకస్మిక తనిఖీలు చేస్తూ సిబ్బంది పనితీరును మార్పుకు శ్రీకారం చుడుతున్నారు. ఇటీవల కలెక్టర్ గుండాల, మోత్కూరు, ఆత్మకూరు(ఎం), తుర్కపల్లి, రామన్నపేట, బొమ్మలరామారం, యాదగిరిగుట్ట, చౌటుప్పల్, బీ.బీ.నగర్, తదితర మండలాల్లోని తహసిల్దార్ కార్యాలయాల్లో ఆకస్మిక తనిఖీలు చేస్తూ భూ సమస్యల పరిష్కారం నిమిత్తం ధరణి పోర్టల్‌లో వచ్చిన గ్రీవెన్స్‌లను తక్షణమే పరిష్కరించేలా ఆదేశాలు జారీ చేశారు. ఎక్కడ విధుల పట్ల అలసత్వం ప్రదర్శిస్తే కలెక్టర్‌చే సస్పెన్షన్ వేటుకు గురవుతామని, అధికార యంత్రాంగంలో కొంత అలజడి మొదలైంది.

**-ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు**

ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దాలని



ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ జిల్లాకే మారుమూల మండలమైన అడ్డ గూడూరు, గుండాల, రాజాపేట, రామన్నపేట ప్రభుత్వ పాఠశాలతో పాటు గురుకుల పాఠశాలలను తనిఖీ చేశారు. విద్యార్థులకు వడ్డించే మధ్యాహ్న భోజనం నాణ్యతా ప్రమాణాలు పాటించడమే కాకుండా విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అనంతరం విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను పరీక్షించేందుకు తరగతి గదుల్లో పాఠశాల ఉపాధ్యాయుడిగా విద్యాబోధన చేయడంతో పాటు విషయ పరిజ్ఞానంపై ఆరా తీస్తుండడంతో రోజుల తరబడి కొంతమంది సెలవులపై దుమ్మా కొట్టే కొంతమంది ఉపాధ్యాయుల్లో మార్పు వచ్చినట్లు కనిపిస్తుంది.

**-పౌష్టికాహారం కల్పనపై దృష్టి**



గ్రామాల్లోని ఐసీడీఎస్ కేంద్రాల ద్వారా గర్భిణీ స్త్రీలకు, బాలింతలతో పాటు ఐదు సంవత్సరాలలోపు వయస్సు కలిగిన విద్యార్థిని, విద్యార్థులకు ప్రభుత్వం అందించే పౌష్టికాహారం అందుతుందా .. లేదా ..? తెలుసుకోవడానికి జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు చేస్తున్నారు. ఇటీవల జిల్లా కలెక్టర్ ఇప్పుడు ఏ మండల కేంద్రానికి వెళ్తున్నారో కనీస సమాచారం బయటకు వెళ్ళనివ్వకుండా తగు జాగ్రత్తలు తీసుకోవడంతో విధుల పట్ల అలసత్వం ప్రదర్శించే వారికి శాఖాపరమైన చర్యలు తీసుకోవడానికి ప్రత్యేక దృష్టి సారించారు. వచ్చిన 10 నెలల కాలంలోనే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు కావడంతో క్షణం తీరిక లేకుండా గడిపిన జిల్లా కలెక్టర్ పాలనపై దృష్టి సారించి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ తన మార్క్ చూపిస్తున్నారు.



## ఓపెన్ టెన్త్, ఇంటర్‌లకు అడ్మిషన్లు

హాలియా, ప్రభాతవార్త, ఆగస్టు 11:

వివిధ కారణాలతో చదువు మధ్యలో మానివేసిన వారి కోసం తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ అధ్వర్యంలో నిర్వహించబడే ఓపెన్ టెన్త్, ఇంటర్ విద్యార్థులకు అడ్మిషన్లు ప్రారంభం అయ్యాయని హాలియా ఉన్నత పాఠశాల కోఆర్డినేటర్ గుండా కృష్ణమూర్తి తెలిపారు. సెప్టెంబర్ 10వ తేదీ వరకు అడ్మిషన్లు స్వీకరించనున్నట్లు ఓపెన్ పదవ తరగతి అడ్మిషన్ల కోసం వారు చదివిన రికార్డ్ షీడ్, ఆధార్ కార్డ్, కుల ధృవీకరణ పత్రం, ఫోటో సమర్పించాలని, ఇంటర్‌కు పదవ తరగతి పాస్ మెమో, టీసీ, కుల ధృవీకరణ పత్రం, ఆధార్‌కార్డ్, ఫోటోతో అడ్మిషన్లు పొందవచ్చని తెలిపారు. ఇంటర్ కోర్స్ ఒకే సంవత్సరంలో పూర్తి చేసుకోవచ్చని ఎమ్ఈసీ, హెచ్ఈసీ, సీఈసీ కోర్సులలో ఇంగ్లీష్ , తెలుగు మీడియంలలో అవకాశం ఉందని తెలిపారు. మిగితా వివరాలకు 9010750686 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

## భూనిర్వాసితులకు న్యాయం చేయాలి

**మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లిన**

**ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి**

**ప్రాజెక్టుల నిర్మాణంపై మంత్రి సమీక్ష**

**సమీక్షలో పాల్గొన్న రాజగోపాల్‌రెడ్డి**

మునుగోడు,11ఆగష్టు,ప్రభాతవార్త:



డిండి ఎత్తిపోతల పథకంలో మునుగోడు యోజకవర్గంలోని కిష్టరాంపల్లి, చర్లగూడెం ప్రాజెక్టుల కింద భూములు కోల్పోయిన నిర్వాసితులు నిలువ నీడ లేక ఇతర ప్రాంతాలకు వలసలు వెళుతున్నారని ఇళ్ల స్థలాలు కేటాయించాలని,వారికి న్యాయం చేయాలని మునుగోడు శాసన సభ్యుడు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి భూనిర్వాసితుల సమస్యలను మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.దేవరకొండ నియోజకవర్గంలోని డిండిలోగల సాంఘిక సంక్షేమ రెసిడెన్సియల్ పాఠశాలలో దేవరకొండ నియోజకవర్గం నీటిపారుదల ప్రాజెక్టులతో పాటు డిండి లిఫ్ట్ ఇరిగేషన్ పథకంలో భాగంగా దేవరకొండ,మునుగోడు నియోజవర్గాలలో నిర్మిస్తున్న ప్రాజెక్టులపై రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆదివారం ఆ శాఖ ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.మునుగోడు నియోజకవర్గంలో ప్రాజెక్టుల నిర్మాణంలో భాగంగా భూములు కోల్పోయిన భూ నిర్వాసితులు ఇతర ప్రాంతాలకు వలసలు వెళుతున్నారని, మానవీయ కోణంలో ఆలోచించి ఇళ్ల స్థలాలు కేటాయించాలని,ఇబ్రహీం పట్నం నియోజకవర్గంలో ఇవ్వాలని అన్నారు. మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.వారికి ఆర్అండ్ ప్యాకేజీలో నైనా న్యాయం చేయాలని కోరారు.అదేవిధంగా మూసి పరివాహక ప్రాంతాలపై దృష్టి పెట్టాలని అన్నారు.ఈ సమీక్ష సమావేశంలో దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్, నీటి పారుదల శాఖ కార్యదర్శి ప్రశాంత్ జీవన్‌పాటిల్, ఇంజనీర్ ఇన్ చీఫ్ అనిల్,నల్లగొండ జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి,నీటిపారుదల శాఖ అధికారులు పాల్గొన్నారు.

## సాగర్ ఎడమ కాలువలోపడి యువకుడు గల్లంతు

**- గల్లంతైన యువకుడి కోసం గాలింపు**

గరిడేపల్లి ఆగష్టు 11 ప్రభాతవార్త



గరిడేపల్లి మండలం వెలి దండ గ్రామం వద్ద ఉన్న సాగర్ ఎడమ ప్రధాన కాలువలో స్నానం చేసేందుకు వెళ్లిన యువకుడు ప్రమాదవ శాత్తు కాలుజారి కాలువలో పడి గల్లంత య్యాడు. గరిడేపల్లి మండలం వెలిదండ గ్రామంలో కామళ్ల మరియారాణి కూతురు వివాహ కార్యక్రమానికి వచ్చిన లక్కల్ల వెంకట్ (21) అనే యువకుడు కాలువలో పడి గల్లంతయా్యడు. గల్లంతైన వెంకట్ ఆచూకి కోసం పోలీసులు, గజ ఈతగాళ్లు ప్రయత్నాలు చేస్తున్నారు. గల్లంతైన యువకుడు వెంకట్ హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన లక్కల్ల సైదులు కుమారుడిగా గుర్తించారు. ఇతను హుజూర్‌నగర్ ప్రభుత్వ జూనియర్ కాలేజీలో డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్నాడు.

# విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి

**- ప్రభుత్వాలు మారుతున్నా విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కావడం లేదు**

**- విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దామోదర్‌రెడ్డి**

*నేరేడుచర్ల ఆగష్టు 11 ప్రభాతవార్త*



విశ్రాంత ఉదో ్యగుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్నట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుంటకండ్ల దామోదర్‌రెడ్డి అన్నారు. ఆదివారం నేరేడుచర్ల పట్టణంలో నూతనంగా నిరి ్మంచిన విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనాన్ని ప్రారంభించి అనంతరం జరిగిన సమావేశంలో ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్నా విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడంతోపాటు హెల్త్ కార్డులను మంజూరు విషయం చర్చించడం కోసం మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దామోదర రాజనర్సింహాతో కలిపి ప్రభుత్వం సభ్య కమిటి వేసిందన్నారు. ఇటీవల సమావేశమైన మంత్రులు కేవలం రేషన్ కార్డుల విషయంలో నిర్ణయం తీసుకున్నారే తప్ప విశ్రాంతి ఉద్యోగుల హెల్త్ కార్డుల విషయంలో నిర్ణయం ప్రకటించలేదనా ్నరు. విశ్రాంతి ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న 4 ఇంక్రిమెంట్లు విడుదల చేయాలని, హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, 398 వా రికి ప్రత్యేక ఇంక్రిమెంట్లు ఇవ్వాలన్నారు. ఇదే విధంగా విశ్రాంత ఉద్యోగుల 29 సమస్యలు పరిష్కరించడం కోసం ప్రభుత్వానికి నివేదిక అంద జేశామని, ఆ సమస్య ల పరిషా ్కరం కోసం జీఆర్‌ఏ పోరాటం చేస్తుంద న్నారు. జిల్లా వ్యాప్తంగా 10 విశ్రాంత ఉద్యోగుల భవనాల నిర్మాణ పనులు కొనసాగు తున్నాయని, వాటిలో మూడు భవనాల నిర్మాణం పూర్తి కావచ్చా యని, భవన నిర్మాణం కోసం స్థలం విరాళంగా ఇచ్చిన కొణతం కృష్ణారెడ్డి సంధ్య దంపతులను అభినందించారు. ఈ సమావేశంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ ్య, జిల్లా అధ్యక్షులు నాగిరెడ్డి సుదర్శన్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లు రాంబాబు, మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, మున్సిపల్ వైస్ చైర్మన్ అలక సరిత, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ తాళ్ల సురేష్‌రెడ్డి, పాలకీడు ఎంపిపి భూక్య గోపాల్, సిపిఐ జిల్లా కమిటి సభ్యుడు ధూళిపాల ధనుంజయనాయుడు, కాంగ్రెస్ పార్టీ నాయకుడు బెల్లంకొండ నర్సింహారావు, విశ్రాంత ఉద్యోగుల సంఘం నేరేడుచర్ల అధ్యక్షులు చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి పోతు గంటి సత్యనారాయణ, సభ్యులు బొడ్డుపల్లి సుందరయ్య, జిలకర రామస్వామి, నిజాల వెంకటరమణారావు, బుచ్చిరెడ్డి, సోమయ్య, దేవయ ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యంగా అభివృద్ధి సాదిద్దాం: ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

*మిర్యాలగూడ, అగస్టు 11 ప్రభాతవార్త*



కులమతాలకతీతంగా ప్రజలు ఐకమత్యంతో జీవిస్తూ మిర్యాలగూడ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందామని మిర్యాలగూడ ఎమ్మెల్యేబత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) అన్నారు. నేను నా మిర్యాలగూడ వన మహోత్సవంలో భాగంగా అదివారం మిర్యాలగూడ మండలంఅవంతీపురం ఈద్గా వద్ద జిల్లా కలెక్టర్ సి.నారాయణెడ్డి,ముస్లీం మతపెద్దలతో కలిసి 2500 మొక్కలు నాటారు. కాలుష్య నివారణ, పర్యావరణ సమతుల్యతకు విస్తృత చెట్ల పెంపకాన్ని సామాజిక బాధ్యతా చేపట్టాలని పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి మాట్లాడుతూ మొక్కలు నాటడంతో పాటు, మొక్కల సంరక్షణపై ప్రజాప్రతినిధులు, అధికారులు దృష్టి సారించాలని, ఉపాధి హామీ పథకం కింద మూడేళ్ల వరకు మొక్కలు నాటి సంరక్షించే అవకాశం ఉందని, ఇందుకు వాచర్లను నియమించుకోవాలని, అంతేకాక సంరక్షణ బాధ్యతలను సైతంమూడేళ్ల వరకు వారే చూస్తారన్నారు. అన్ని గ్రామ పంచాయతీల్లో నీటి ట్యాంకర్లు ఉన్నందున వాటిని వినియో గించు కోవాలని, ఎట్టి పరిస్థితుల్లో మొక్కలు చనిపోకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు శంకర్‌నాయక్, మిర్యాల గూడ ఎంపిడిఓ శేషరిగిశర్మ, సీనియర్ నాయకులు ధీరావత్ సైల్కాబ్ నాయక్, పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, కౌన్సిలర్ జాని, నల్లగొండ క్యాయిన్ చైర్మన్ పోలగాని వెంకటేష్‌గౌడ్, ఎపిఎం కృష్ణ మూర్తి, ఎపిఓ కళావతి, ఎంపిఓ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# డిండి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేయాలి

*చౌటుప్పల్, ఆగస్టు 11 ప్రభాతవార్త*



మునుగోడు-దేవరకొండ నియొజకవర్గాలను సస్యశ్యామలం చేసే డిండి ఎత్తిపోతల పథకాన్ని తక్షణం పూర్తి చేయాలని సిపిఐ జాతీయ సమితి సభ్యులు, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన చౌటుప్పల్‌లో మాట్లాడుతూ డిండి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేయాలని, ఎస్ఎల్‌బిసి సొరంగం పూర్తికి నిధులు కేటాయించాలన్నారు. డిండి ఎత్తిపోతల పథకం నిర్మాణం పూర్తి చేసి సుమారు 3.61 లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలన్నారు. జిఓ నెం. 107 విడుదల చేసి చర్లగూడెం వద్ద అప్పటి సిఎం కేసిఆర్ ఈ పథకాన్ని శంకుస్థాపన చేశారన్నారు. మునుగోడు, దేవరకొండ నియోజవకర్గాలకు సాగునీరు అందించేందుకు సింగరాజుపల్లి, గొట్టిముక్కల, చింతపల్లి, కిష్టారాంపల్లి, చర్లగూడెం, రిజర్వాయర్ల నిర్మాణం జరుగుతున్నాయని, కానీ ఈ పథకాలు నేటికి గత ప్రభుత్వం డిపిఆర్‌ను ఆమోదించలేదన్నారు. పర్యావరణ అనుమతులు సైతం పందలేదన్నారు. దీంతో ఈ ప్రాజెక్టు విషయమై ప్రజల్లో తీవ్ర ఆందోళన నెలకొన్నదన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులో అంతర్భాగమైన ఎదుల్లా రిజర్వాయర్ నుంచి రోజుకు 0.5 టిఎంసిల చొప్పున 60 రోజుల పాటు 30 టిఎంసిలు నీటిని తీసుకునే విధంగా డిపిఆర్ ఆమోదించాలని, పర్యావరణ అనుమతులు పొందాలని ప్రభుత్వాన్ని కోరారు. డిండి ఎత్తిపోతల పథకం ఎస్ఎల్‌బిసి సొరంగం పూర్తి చేసేందుకు అవ సరమైనన్ని నిధులు కేటాయించాలన్నారు. గత పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టుల విషయాన్ని గాలికి వదిలేసిందన్నారు. ఈ కార్యక్ర మంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఇటి.నర్సింహా, ఏఐటి యుసి జాతీయ నాయకులు ఉజ్జిని రత్నాకర్‌రావు, సిపిఐ మండల కార్య దర్శి పల్లె శేఖర్‌రెడ్డి, పగిళ్ల మోహన్‌రెడ్డి, బద్దుల సుదాకర్ యాదవ్, రొండి నర్సింహా, బోయ మంకులు, టంగుటూరి రాములు తదితరులున్నారు.

## వెంకిర్యాలలో ఘనంగా గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో బోనాల వేడుకలు

*బీబీనగర్, ఆగస్టు 11 ప్రభాతవార్త*

బీబీనగర్ మండలం వెంకిర్యాల గ్రామంలోని గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో గంగతెప్ప, బోనాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమంలో గంగపుత్ర సంఘం అధ్యక్షులు పూస జహాంగీర్, కాంగ్రెస్ నాయకులు చెరుకు అచ్చయ్యగౌడ్, వెల్లంకి హర్షవర్ధన్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రాస మల్ల శ్రీనివాస్, కాంగ్రెస్ గ్రామశాఖ అద్య క్షులు ఆరె నర్సింహా, వెంకి ర్యాల గ్రామ మాజీ సర్పంచు అరిగె సుదర్శన్, ఇటికాల శంక రయ్య, గౌటి మల్లికార్జున్, చెరుకు బాలరాజు, గౌటి గణేష్, పాల భాస్కర్, గాయపాక, పొన్న సురేందర్, నాశబోయిన ప్రసాద్, నర్సింహా గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఘనంగా ముత్యాలమ్మ తల్లి బోనాలు

*నల్లగొండ అర్బన్, ప్రభాతవార్త :*



నల్లగొండ పట్టణలోని పాతబస్తీ శ్రీకృష్ణ నగర్ యాదవ సంఘం ఆధ్వర్యంలో ముత్యాలమ్మ తల్లి బోనాలు పండుగ ఆదివారం ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు గుండెబోయిన వెంకన్న యాదవ్, వార్డ్ కౌన్సిలర్ ఎడ్ల శ్రీను యాదవ్, యాదవ సంఘం అధ్యక్షుడు జిల్లెల్ల సత్తయ్య యాదవ్, గౌరవ అధ్యక్షులు మద్ది మల్లయ్య, ఎడ్ల నరసింహ, కడారి రాజు, గంగన్న బోయిన లోహిత, కోశాధికారి, ఆవుల ఎంకన్న, ఆవుల పరశురాం, జనగా మల్లేష్, యూత్ అధ్యక్షులు మండల నాగరాజు, తీగల శివ, యాదవ సంఘం, కమిటి సభ్యులు, భక్తులు మహిళలు అధిక సంఖ్యలో బోనాలతో పాల్గొన్నారు.

## సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బోనాలు: ఎమ్మెల్యే

*మిర్యాలగూడ, అగస్టు 11 ప్రభాతవార్త*



తెలంగాణ సంస్కృతికి సంప్రదాయాలకు ప్రతీకగా శ్రావణమాసం బోనాలు నిలు స్తాయని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్)అన్నారు. అది వారం పట్టణంలోని ఈదులగూడెం కాలనీ శ్రీముత్యాలమ్మ పరమేశ్వరి అమ్మ వారి బోనాల మహోత్సవంలో అయన పాల్గొనిప్రత్యేక పూజలు చేశారు. నియోజకవర్గ ప్రజలంతా అయురారోగ్యాలు కలిగి పాడిపంటలు సమృ ద్ధిగా విస్తరించాలని కోరుకున్నట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా పెద్ద ఎత్తున హాజరైన మహిళలు అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కలు తీర్చు కున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడునూకల వేణు గోపాల్‌రెడ్డి, కౌన్సిలర్లు బండి యాదగిరిరెడ్డి,ముదిరెడ్డి నర్సిరెడ్డి, చల్లా నాగమ్మ వెంకన్న యాదవ్, కాంగ్రెస్ నాయకులు పుట్టపాక శ్రీనివాస్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

*చిట్యాల రూరల్, ఆగస్టు 11, ప్రభాతవార్త*



చిట్యాల మండలం లోని గుండ్రా ంపల్లి గ్రామంలో చిన్న పాటి వర్షానికి, ఈదురు గాలులకు వెంటనే విద్యుత్ సరఫరా నిలిచి పోతోందని దీంతో గ్రామ స్తులు రాత్రివేళల్లో తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొంటు న్నారని, అదేవిధంగా గుండ్రాంపల్లిలో ఆర్టీసీ ఎక్స్ ప్రెస్ బస్సులను ఆపేందుకు రిక్వెస్ట్ బస్ స్టాప్ ఏర్పాటు చేయించి ప్రయాణీకుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆగ్రామానికి వచ్చిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంకు ఆగ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నమ్ముల విజయ్‌కుమార్‌గౌడ్ ఆపార్టీ నాయకులు, కార్య కర్తలతో కలిసి వినతిపత్రం అందజేశారు. స్పందించిన ఎమ్మెల్యే సంబ ంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనరసింహ, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, గ్రామశాఖ అధ్యక్షుడు నమ్ముల విజయ్ కుమార్‌గౌడ్,నాయకులు బండ కిష్టయ్య, బండ అంజయ్య, దుబ్బ కుమార స్వామి, దోర్నాల రామచంద్రం, చెరుకు స్వామి, గోపగోని నర్సింహా, చెరుకు రామలింగం, బుస్సు మధు, అంబాల ప్రవీణ్, అంతటి శ్రీనివాస్, రాచకొండ శ్రీనివాస్, బుస్సు శ్రీనివాస్, కాసర్ల నర్సింహా, గోపగోని లింగస్వామి, అన్నెబోయిన రమేష్, నమ్ముల వెంకటేష్, బడే రవి, నక్కెర్తి శ్రీనివాస్, అన్నెబోయిన లక్ష్మయ్య, జిల్లా వెంకటేష్, కురుమర్తి లింగస్వామి, బొడిగె రామకృష్ణ, నమ్ముల లోకేష్, జవాజి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# మూఢనమ్మకాలను విడనాడాలి, జనవిజ్ఞానవేదిక

మిర్యాలగూడ, అగస్టు 11 ప్రభాతవార్త

అధునీక ప్రపంచంలో మానవుడు శాస్త్ర సాంకేతికపరంగా ఎంతో అభివృద్ధి చెందుతున్నప్పటికీ బాణామతి, చేతబడులు వంటి మూఢ నమ్మకాలను విడనాడాలని జనవిజ్ఞానవేదిక నాయకలు కోల శ్రీనివాస్, పాదూరి రమణారెడ్డిలు అన్నారు. అదివారం స్థానిక రెసిడెన్షియల్‌కాలనీలో గత అమావాస్యనాడు ఒక వేపచెట్టు కింద కొబ్బరికాయాలను గుర్తు తెలియని వ్యక్తి ఉంచాడని, అవి ంంత్రించినకొబ్బరికాయాలని, అక్కడి కాలనీవాసులు భయందోళలకు గురికావడంతో విషయం తెలుసుకున్న నవిజ్ఞానవేదిక నాయకులు అ ప్రదేశానికి వెళ్లి అ కొబ్బరి కాయలు పగలగొట్టి అక్కడే వాటిని తిని, ఇటువంటి చర్యలు పట్ల అందోళన చెందవద్దని, వగాహన కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ప్రచార సంస్థ ఒక్క శ్రీనివాస్‌చారి,



జనవిజ్ఞాన వేదిక జిల్లా మాజీ అధ్యక్షులు గుత్తికొండ సుదర్శన్‌రెడ్డి, జిల్లా ప్రధానకార్యదర్శి అమరయ్య, శ్రీనివాస్‌రెడ్డి, ఉదయకుమారి,రేణుక, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా బోనాల ఉత్సవాలు

గుండాల ప్రభాతవార్త:

మండలంలోని వివిధ గ్రామాలతో పాటు గుండాల మండల కేంద్రంలో గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం ఆయా గ్రామాలలో ఇంటి ఒక్క బోనం చొప్పున మహిళలు తీసుకువచ్చి గ్రామస్తులందరూ ఒకచోట కలిసి బోనాలను ఊరేగింపుగా గ్రామ దేవతల వద్దకు తీసుకువచ్చి మొక్కలు చెల్లించుకున్నారు. గ్రామంలో ఎలాంటి రోగాలు రాకుండా చూడాలని అమ్మవార్లను మొక్కుకున్నారు. కుల సంఘాలు, గ్రామ యూనిటీగా అమ్మవార్లకు బోనాలు సమర్పించారు. ఆయా గ్రామ కమిటీల ఆధ్వర్యంలో ఏర్పాట్లు గ్రామపంచాయతీ సెక్రెటరీ కల్పించారు. ఇందులో భాగంగా గుండాల మండల కేంద్రంలో ఉన్న ఎంపీడీవో కార్యాలయం



ముందున్న దేవతల బండపై అన్ని రకాల ఏర్పాట్లు చేసి రంగురంగుల విద్యుత్ కాంతులతో ఆలయాలు ముస్తాబు చేశారు. మండలంలోని తుర్కలషాపురం, పెద్ద పడిశాల, వస్తా కొండూర్ తదితర గ్రామాల్లో బోనాల పండుగను ఘనంగా జరుపుకున్నారు. బోనాల ఉత్సవాలలో స్థానిక పెద్దలు వివిధ సంఘాల నాయకులు, పార్టీ నేతలు, మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రిలో స్వాతి నక్షత్రం సందర్భంగా గిరి ప్రదక్షణలో పాల్గొంటున్న భక్తులు

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:



స్వాతి నక్షత్రం సందర్భంగా యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామివారి కొండ చుట్టూ కుటుంబ సమేతంగా గిరి ప్రదక్షిణలో ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, ఆలయ ఈవో భాస్కర్ రావు, స్థానికులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ గిరిప్రదక్షిణలో తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుండి గిరి ప్రదక్షిణ చేయుటకు తరలివస్తున్నారు. స్వామివారి గిరి



ప్రదక్షిణలో పాల్గొని, అనంతరం స్వామివారిని దర్శించుకుంటే సకల అభిష్టాలు నెరవేరుతాయని నమ్మకం. ఈ సందర్భంగా ప్రతి స్వాతీ నక్షత్రం రోజు, ప్రతిరోజు కూడా నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున భక్తులు గిరి ప్రదక్షణలో పాల్గొంటుండడం ప్రత్యేకత. భక్తులు ముందుగా పాదాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, జై బోలో లక్ష్మీనరసింహస్వామి అంటూ, భజనలు చేస్తూ, యధా ఋషి వద్ద నమస్కరించి ఈ గిరిప్రదక్షిణ కొనసాగించారు.

# శ్రీ శ్రీమన్నారాయణ భజన బృందంకు ఏకరూప చీరలు అందజేత

## బహుమతిగా అందజేసిన శ్రీ రామకృష్ణ సాయి మందిరం నిర్వాహకులు

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో ప్రతి శనివారం రాత్రి సహస్రనామార్చనలు పారాయణం చేస్తున్న శ్రీ శ్రీమన్నారాయణ భజన బృందం మహిళలకు ఆలయం తరపున ఏకరూప చీరలను బహుమతిగా అందజేసి సత్కరించారు. నిత్య పూజలు విశేష కార్యక్రమాలు అధికంగా జరుగుతున్న శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో శ్రీ శ్రీమన్నారాయణ మహిళా భజన బృందం ప్రతి శనివారం రాత్రి ఆలయంలో విష్ణు సహస్రనామాలు, హనుమాన్ చాలీసా, లలిత షమస్రనామాలు ఇతర పారాయణలో నామార్చనలు ఎంతో భక్తి శ్రద్ధలతో కొనసాగిస్తుండడంతో ఆలయానికి మరింత శక్తి, మహిమను అందిస్తున్న మహిళా బృందంకు ఆలయం తరపున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతూ నిర్వాహకులు ఏకరూప చీరలను అందజేశారు. ఆలయంలోని ప్రతిష్టా దేవత మూర్తుల వద్ద చీరలను ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు చేసినా అనంతరం ప్రసాదంగా వారికి అందజేశారు. ఈ సందర్భంగా మొదటగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ వారికి ఆలయంలోని దేవత మూర్తులకు ప్రత్యేక పూజలు జరిపించి ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేసిన అనంతరం, చీరలు అందజేసి అభినందించారు. ఈ సందరర్భంగా శ్రీ శ్రీమన్నారాయణ భజన బృందం మాట్లాడుతూ.. ఆలయ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. శ్రావణమాసంలో 16వ తేదీ శుక్రవారం సాయంత్రం 6 గంటలకు శ్రీ రామకృష్ణ సాయి మందరంలో సామూహిక కుంకుమార్చన నిర్వహిస్తున్నట్లు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. కుంకుమార్చన పూజా సామాగ్రి ఆలయ నిర్వాహకులు అందజేస్తున్నట్లు, కేవలం మంగళహారతితో రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ర్యాపాక భాగ్యలక్ష్మి, పెంట రజిత, బిర్రు భాగ్యలక్ష్మి, భోగ లత, రంగ లక్ష్మి, వేముల లత, చామకూర అరుణ తదితరులు పాల్గొన్నారు.






# ఘనంగా తులసీదాసు జయంతి ఉత్సవం

మేళ్లచెరువు ఆగష్టు 11 ప్రభాతవార్త

శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రావణ ఆదివారం తులసీదాసు జయంతి సందర్భంగా అభిషేకములు, అర ్చనలు, పారాయణములు, దైవనామ స్మరణ భజన కార్యక్రమాలు, అన్నప్రసాద వితరణ, గు డి సేవలు, విశేష అర్చనలు, పూజలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో నరగిరినాధుని రంగభట్ట రాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, అధిక సంఖ ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ డిపో అధికారి పనితీరుపై బీజేపీ కన్నెర్ర

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:



ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట పట్టణంలో ఉన్నటువంటి ఆర్టీసీ డిపోకు చెందినటువంటి బస్సులలో డిపో ప్రారంబం నుండి ఇప్పటివరకు బస్సులలో ఫోటోలు లక్ష్మీనరసింహస్వామి నామాలు ఉండేవి, అయితే శనివారం రాత్రి డిపో మేనేజర్ ఆదేశానుసారం ఎంఎఫ్ దాదాపు 30 బస్సులలో స్వామివారి ఫోటోలను అవమానకర రీతిలో తొలగించి, స్వామివారి యొక్క నామాలను బ్లేడ్‌తో పీకించి తొలగించారని, ఈ విషయం తెలుసుకున్న స్థానిక బీజేపీ నాయకులు ఆదివారం బస్ డిపోకు వెళ్లి ప్రశ్నించగా నిర్లక్ష్యంగా సమాధానం చెబుతూ, మాకు ఆర్డర్ ఉంది మేమిట్లనే చేస్తామని చెప్పారని తెలిపారు. డిఎం అందుబాటులో లేనందు అక్కడున్నటువంటి అధికారికి వినతిపత్రం అందజేశారు. దీనికి బాధ్యులుగా ఉన్న అధికారిని తొలగించాలని, రెండు రోజులలో ప్రతి ఒక్క బస్సులో స్వామివారి ఫోటో ఉండాలని లేనిపక్షంలో భారీ ఎత్తున నిరసన కార్యక్రమాలు చేస్తామని పట్టణ అధ్యక్షుడు కర్రే ప్రవీణ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కాదురి అచ్చయ్య, మండల అధ్యక్షులు గుంటిపల్లి సత్యం, పట్టణ ప్రధాన కార్యదర్శి ఆకుల చంద్రమౌళి, జిల్లా భానుచందర్ గౌడ్, పట్టణ బీజేవైఎం అధ్యక్షులు బోడ బుచ్చిబాబు, ఓబీసీ మోర్చ అధ్యక్షులు మందోజు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ యాదాద్రి లక్ష్మీ నరసింహస్వామివారి సన్నిధిలో కోయ బాలరాజు జన్మదిన వేడుకలు

రాజాపేట ప్రభాతవార్త:



యాదాద్రి భువనగిరి జిల్లా, ఎంఈఎఫ్, యాదాద్రి భువనగిరి జిల్లా ఇంచార్జ్ ఇంజ మహేష్ మాదిగ ఆధ్వర్యంలో స్వాతి నక్షత్రం పురస్కరించుకొని శ్రీ యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామి కొండపైన ఆదివారం రాజాపేట మండల ఎమ్మె స్ఎఫ్ నాయకులు కోయ బాలరాజు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి, శాలువాతో సన్మానించారు. శ్రీ యాదాద్రి లక్ష్మి నరసింహస్వామి వారి ఆశీస్సులతో, మరెన్నో జన్మదిన వేడుకల చేసుకోవవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజాపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇంజ నరేష్, ఆలేరు మండల యూత్ నాయకులు గంధమాల నవీన్, తుర్కపల్లి తహసిల్దార్ ఆఫీస్, సీనియర్ అసిస్టెంట్, నరసింహ, రాజాపేట మండల యూత్ నాయకులు పాల్గొన్నారు.

# మాదిగల అమరవీరుల సంస్మరణ సభను విజయవంతం చేయాలి



పెన్‌పహాడ్,11ఆగష్టు,ప్రభాతవార్త:

ఎమ్మార్పిఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ ఆధ్వర్యంలో ఈ నెల 13న హైద్రాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్న మాదిగల సంస్మరణ సభను విజయవంతం చేయాలని రాష్ట్ర కోర్ కమిటి సభ్యులు పల్లేటి లక్ష్మణ్ మాదిగ పిలుపునిచ్చారు.ఆదివారం మండల కేంద్రంలో జిల్లా నాయకులు లక్కపాక రవీంద్రనాథ్ ఠాగూర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సుప్రీం కోర్టు తీర్పును స్వాగతిస్తూ,30 సంవత్సరాలు నిరంతరం పోరాటం చేసి వర్గీకరణ సాధించుకోవడంలో ఎంతోమంది తమ జీవితాలను త్యాగం చేశారని,వారు చివరివరకు ఎబిసిడి వర్గీకరణే లక్ష్యంగా పోరాటం చేశారన్నారు.ఈ సందర్భంగా పోరాటంలో అమరులైన వారిని గుర్తు చేసుకున్నారు.వారికి ఘన నివాళులర్పించి ,వారి త్యాగాలను స్మరించుకోవాలని కోరారు. ఈ సభకు జిల్లానుంచి అధిక సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో లక్కపాక పిచ్చయ్య, శ్రీకాంత్, రాములు, నవీన్, నాగయ్య, వెంకన్న,జంపయ్య, హనుమయ్య,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముత్యాలమ్మ పండుగ



నూతనకల్,11ఆగష్టు,ప్రభాతవార్త:

మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో గ్రామ దేవత అయిన ముత్యాలమ్మ తల్లి పండుగను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగద మహిళలందరూ అమ్మవారి కోసం బోనాలను అంగరంగ వైభవంగా తయారు చేసి బాజా భజంత్రీలు,భజనలు,కోలాటాలు,నృత్యాల నడుమ ఊరేగింపుగా వెళ్లి ముత్మాలమ్మతల్లికి భక్తి శ్రద్ధలతో సమర్పించారు.ఈ కార్యక్రమాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం భక్తులు పోతరాజుకు బలిహారణతో తమ మొక్కులను తీర్చుకున్నారు. ప్రత్యేకించి మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామంలో శనివారం రాత్రి బోనాలను అంగరంగ వైభవంగా ఊరేగింపుగా బయలుదేరి వెళ్లి అమ్మవారికి సమర్పించి రాత్రంతా జాగారణ చేస్తూ అమ్మవారి పురాణగాథలను,చరిత్రలను తెలియజేసే కథలను చెప్పడం ఇక్కడ ఆనవాయితీ.తమ మొక్కులు తీర్చుకోవడం పూర్వం నుండి ఆనవాయితీగా వస్తుండటం ఇక్కడ విశేషత.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, యువజన సంఘాల నాయకులు, గ్రామ పెద్దలు,,భక్త ప్రజలు,తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం



మఠంపల్లి ఆగష్టు 11 ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలా దిమంది భక్తుల నడుమ అర్చకులు శా స్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, కార్యని ర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రావ ాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సి ంహమూరి్త, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక బోనాల పండుగ



మఠంపల్లి ఆగష్టు 11 ప్రభాతవార్త

తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల పండుగను మండలకేంద్రంలో ప్రజలు కన్నుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రా మంలోని ముత్యాలమ్మ, పోలేరమ్మ, ఆండాళమ్మ గ్రామ దేవతలను మహిళలు బోనాలతో, ప్రభలతో భజనలు, భక్తి గీతాలు ఆలపిస్తూ ఆలయాల వద్దకు చేరుకొని బోనాలు సమర్పించారు. గొర్రె పోతులు, కోడి పుంజులను అమ్మవార్లకు బలిఇచ్చి బోనాలు చెల్లించి మొ క్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్థులు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా గ్రామ దేవతలకు శ్రావణమాసంలో బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకుంటే వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండి గ్రామంలో అంటువ్యాధులు రాకుండా ప్రజలను సుఖ శాంతులతో ఉండాలని దేవతలు దీవిస్తారని, తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల పండగను ప్రతి సంవత్సరం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు. ఈ కార్య క్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సూర్యాపేట వార్త

# ఘనంగా బోనాల పండుగ
## గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు

పెన్‌పహాడ్,11ఆగష్టు,ప్రభాతవార్త:



మండలంలోని వివిద గ్రామాలైన పొట్లపహాడ్, అనాజిపురం,దోసపహాడ్‌లో ఆదివారం బోనాల పండుగను గ్రామాల ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాలలో కొలువై ఉన్న గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.శ్రావణ మాసం చివరి ఆదివారం కావడంతో గ్రామ దేవతలకు ఆయా గ్రామాలలో ఇంటికొక్క బోనం చొప్పున మహిళలు ఊరేగింపుగా బయలుదేరి గ్రామస్తులంతా ఒక్క చోట కలిసి బోనాలను గ్రామ దేవతల వద్దకు తీసుకెళ్లి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామంలో ఎలాంటి రోగాలు రాకుండా చూడాలని అమ్మవారిని కోరుకున్నారు.వర్షాలు సమృద్ధిగా పడి పంటలు బాగా పండాలని, పశు పక్ష్మాదులు , పిల్లా పాపలు చల్లగా ఉండాలని వేడుకున్నారు.గ్రామంలో ముత్మాలమ్మ దేవతకు బోనాలు సమర్పించారు.ఈ కార్యక్రమంలో మాజి సర్పంచ్ రామినేని పుష్పావతి,కృష్ణయ్య, చెన్నూ శ్రీనివాస్‌రెడ్డి,భక్తులు మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బోనాల పండుగ

మోతె,11ఆగష్టు,ప్రభాతవార్త:




మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాలలోని ప్రజలు బోనాల పండుగను ఆదివారం ఘనంగా నిర్వహించారు. బోనాలను డప్పు వాయిద్యాల మధ్య ఊరేగించారు.అమ్మవారికి బోనాలు,నైవేద్యాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని గ్రామస్తులు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుతూ ప్రతి ఏడాది పండుగ నిర్వహిస్తామని గ్రామ పెద్దలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు,గ్రామ పెద్దలు,మహిళలు,తదితరులు పాల్గొన్నారు.


# ఘనంగా ముత్యాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట

ప్రభాతవార్త, సూర్యాపేట:

ముత్యాలమ్మ తల్లి పండుగ(బోనాలు) తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక అని తెలంగాణ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. సూర్యాపేట మండలంలోని కేటీ అన్నారం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ముత్యాలమ్మ తల్లి, పోతురాజుల విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ఆయన ఆదివారం ముఖ్యఅతిధిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు. ముత్యాలమ్మ తల్లి ఆశీస్సులు గ్రామప్రజలందరికీ ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి, పాడిపంటలు కలిగి అందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. గ్రామ ముత్యాలమ్మ తల్లి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో హోమం, చండీ హోమం, యాగం, మహా పూర్ణవతి, అత్యంత వైభవోపేతంగా కన్నులపండువగా నిర్వహించారు. గోమాత దర్శనం అనంతరం అన్నదానం గ్రామ ప్రజలకకు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు షఫీ ఉల్లా, వెలుగు వెంకన్న, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రముఖ వైద్యులు డాక్టర్ వూర రామ్మూర్తి యాదవ్, మాజీ కౌన్సిలర్లు తండు శ్రీనివాస్ గౌడ్, వల్దాస్ దేవేందర్, పిల్లల రమేష్ నాయుడు, స్వామి నాయుడు, ఫారుక్, మాజీ సర్పంచ్ బైరెడ్డి భీమిరెడ్డి, ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# చట్టసభల్లో వెంటనే ఏబీసీడీ వర్గీకరణ అమలు చేయాలి



ఆలేరు ప్రభాతవార్త:

చట్టసభలో వెంటనే ఏబీసీడీ వర్గీకరణను అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి కందుల శంకర్ అన్నారు. ఆదివారం మండలంలోని మంతపురి గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామశాఖ కందుల నర్సింగ్ రావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఏబీసీడీ వర్గీకరణ సందర్భంగా విజయోత్సవ సభ నిర్వహించగా హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో రిజర్వేషన్ల ప్రకారం ఉద్యోగాలు కల్పించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో మాదిగలకు ఒక్క టికెటు కూడా కేటాయించకపోవడం బాధకరమన్నారు. అనంతరం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం కందుల శంకర్ దంపతులను ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బైరపాక నాగరాజు, పంగా కిషన్, గ్యార బాలచేందర్, గ్యాదపాక బాలనర్సయ్య, తాటికాయల శంకర్, పంగ రవీందర్, కందుల కుమార్, సిద్ధులు, స్వామి, కర్ణాకర్, కృష్ణమూర్తి, రాజు, క్రాంతి, శ్రీకాంత్, పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

# మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలి

## మహనీయుల విగ్రహాల శుద్ధికరణ

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:



ప్రతి ఇంటిపై జాతీయ జెండా కార్యక్రమంలో భాగంగా ఆదివారం పట్టణ శాఖ అధ్యక్షులు రత్నపురం బలరాం, యువ మోర్చా అధ్యక్షులు కానుకుంట్ల రమేష్‌ల ఆధ్వర్యంలో పట్టణంలోని మహనీయుల విగ్రహాలను శుద్ధి చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ మాయ దశరథలు ముఖ్యఅతిథులుగా విచ్చేసి మాట్లాడుతూ.. భారతదేశానికి ఎన్నో ఏళ్ల బానిస సంకెళ్లను విడిపించిన మహనీయులను స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మహనీయులను ఆదర్శంగా తీసుకొని స్ఫూర్తి నింపుతూ అన్ని రంగాలలో దేశాన్ని ముందుకు తీసుకుపోవాల్సిన బాధ్యత యువతపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, స్పోక్ పర్సన్ కోళ్ల బిక్షపతి, పోకల రవీందర్, వద రాజు ఉమా శంకర్, పంచద్దుల బలరాం, యువ మోర్చా జిల్లా అధ్యక్షులు పట్నం కపిల్, జనగాం నరసింహా చారి తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు యోగిరెడ్డి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

## -టీజేయు యాదాద్రి భువనగిరి

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:



వరంగల్ జిల్లాకు చెందిన యువ జర్నలిస్ట్ యోగి రెడ్డి మృతి చెందడం బాధాకరంమని, ఆ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.50 లక్షల ఆర్థిక సాయం అందజేసి కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి తరపున డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని స్థానిక వినాయక చౌరస్తాలో జర్నలిస్ట్ యోగి రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు షానుర్ బాబా మాట్లాడుతూ.. యువ జర్నలిస్టు యోగి రెడ్డి మృతి చెందడం బాధాకరమైన విషయమని, ప్రభుత్వాలు, పాలకులు నారుతున్నప్పటికీ జర్నలిస్టుల పరిస్థితులు మారటం లేదని, ఆ దిశగా ఆలోచించే నాథుడు ఎవరు లేరని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో జర్నలిస్టుల సంక్షేమ వృత్తి భద్రత వారి కుటుంబ పరిస్థితులపై ప్రభుత్వం దృష్టి సారించాల్సిన అవసరం ఉందని అన్నారు. యోగిరెడ్డి కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు, ఆర్థిక సాయం అందించి కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా పోచమ్మ తల్లి బోనాల పండుగ

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలం వాసాలమఱ్ఱి గ్రామంలో ఆదివారం పోచమ్మ తల్లి బోనాల పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని కులాల గ్రామస్తులు ఉదయం బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించి తమ మొక్కులను తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# వైభవంగా యాదగిరీషుని అఖండ దీపం ప్రారంవిష్ణుభోత్సవం

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:



యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట కొండపైన విష్ణు పుష్కరిణి, అఖండ దీపాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విఫన, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రారంభించారు. ముందుగా స్వామివారి వద్ద సంకల్ప పూజ చేసి స్వామివారి పుష్కరిణిలో ప్రభుత్వ విఫ్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అనిత దంపతులు స ంకల్ప స్నానం చేశారు. అనంత రం స్వామివారి అఖండ దీపాన్ని ప్రారంభించారు. అనంతరం ఆలయంలో శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య దంపతులకు ఆశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు లడ్డు ప్రసాదం అందజేశారు.




# పోచమ్మ తల్లికి ఘనంగా సామూహిక బోనాలు

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:



భువనగిరి పట్టణంలోని అర్బన్ కాలనీలో పోచమ్మ తల్లికి ఆదివారం సామూహిక బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పోచమ్మ తల్లి ఆశీస్సులతో భువనగిరి పట్టణ, పరిసర ప్రాంత ప్రజలను చల్లగా చూడాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, పోత్నాక్ ప్రమోద్ కుమార్, తాంగ్గెళ్లపల్లి రవి కుమార్, పోలిశెట్టి అనిల్ కుమార్, కడారి వినోద్, కుశంగుల రాజు, జహంగీర్, వస్తువుల సాయి కిరణ్, హరీష్, జై రామ్, ఎండీ.హమీద్, పృధ్వి రాజు, శ్రవణ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ సంఘం నూతన జెండా ఆవిష్కరణ

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:



భువనగిరి పట్టణంలోని శ్రీరామ్ నగర్ కాలనీలో ఆదివారం ముదిరాజు సంఘం అధ్యక్షులు నాగరాజు ఆధ్వర్యంలో నూతన ముదిరాజ్ సంఘం జెండాను ఉడుత శంకర్ ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ మున్సిపల్ ఛైర్మన్ పెంట నరసింహ మాట్లాడుతూ.. ముదిరాజ్ బంధువులు కలిసిమెలిసి ఉండి కాలనీలో ముదిరాజ్ జెండా ఆవిష్కరించడం చాలా సంతోషంగా ఉందని, ముదిరాజుల హక్కులను సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇట్టబోయిన గోపాల్, గొర్రెంకల శివ శంకర్, జహంగీర్, చింతల శ్రీశైలం, ఉడుత బాస్కర్, పెంటపోయిన సత్యనారాయణ, ఉడుత వెంకటేష్, పెంటపోయిన దనంజయ్, దొప్ప రమేష్, చింతల రాము, ఉడుత ప్రసాద్, దొప్ప ఉపేందర్, జోగుతేజ, పిట్టల బాల నరసింహ, సాదు విజయ్, పిట్టల బాలరాజ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# నేడు బౌద్దస్థూపంను సందర్శించనున్న డిప్యూటి సిఎం, మంత్రులు

నేలకొండపల్లి, ఆగస్టు 11 ప్రభాతవార్త:

ఈ నెల 12వ తేదీన ఉదయం 8గంటలకు నేలకొండపల్లి లోని దక్షిణ భారతదేశంలోనే అతిపెద్దదైన బౌద్ధస్థూపంను రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, రాష్ట్ర రెవెన్యూ,గృహనిర్మాణ, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర పర్యాటక,ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సందర్శించనున్నట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు.

# సామాజిక న్యాయం, అభివృద్ధే లక్ష్యంగా పోరాటాలు

## సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధూళిపాల ధనుంజయనాయుడు



నేరేడుచర్ల ఆగష్టు 11 ప్రభాతవార్త

సామాజిక న్యాయం అభివృద్ధే లక్ష్యంగా పోరాటాలు చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధూళిపాల ధనుంజయనాయుడు అన్నారు. ఆదివారం ఆయన నేరేడుచర్లలో జరిగిన ఏఐవైఎఫ్ నేరేడుచర్ల పట్టణ కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశాన్ని బడా బాబుల చేతిలో పెట్టాడని ఆరోపించారు. బడాబాబులు చేసిన రూ.16 లక్షల కోట్ల అప్పులను మోదీ రద్దు చేశారని అన్నారు. దేశ సంపద కొద్దిమంది చేతుల్లోనే ఉందని, వాటిని పేద ప్రజలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రానికి కేం ద్రం ఎందుకు మొండి చేయి చూపారని అన్నారు. మోడీ పాలనలో కేవలం కుల మతాల మధ్య చిచ్చు తప్ప దేశానికి ఒరిగింది ఏమీలేదన్నారు. అసంఘటిత కార్మికుల హక్కులను కాపాడటం, పని భద్రత కల్పించేందుకు, రైతు వ్యతిరేక విధానాలపై సిపిఐ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, దోమకొండ సురేష్, కర్నాటి నర్సిరెడ్డి, రైతు సమితి సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎల్ 27 ఎత్తిపోతల పథకం ద్వారా సాగు నీరు విడుదల చేయాలి

## బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సురేష్‌బాబు



నేరేడుచర్ల ఆగష్టు 11 ప్రభాతవార్త

నాగార్జునసాగర్ ఎడమ ప్రధాన కాలువ పరిధిలోని నేరేడుచర్ల మండలం మేడారం సమీపంలో ఉన్న ఎల్- 27 లిఫ్ట్‌ను వెంటనే మరమ్మతులు చేపట్టి రైతులకు సాగు నీరు విడుదల చేయాలని నేరేడుచర్ల బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు అరిబండి సురేష్‌బాబు ఆదివారం డిమాండ్ చేశారు. సాగర్ ఎడమ కాలువ ద్వారా నీరు విడుదల చేసి సుమారు 10 రోజులు అయినా ఇంతవరకు లిఫ్ట్‌ను ప్రారంభించలేదన్నారు. లిఫ్ట్ కింద అన్ని చెరువుల్లో చుక్క నీరు లేక వెల వెలపోతున్నాయ ని ఆందోళన వ్యక్తం చేశారు. నీరు లేక రైతులు వరినాట్లు వేయలేకపోతున్నారని విచారం వ్యక్తం చేశారు. బోర్లు ఉన్నవారు కొద్ది మంది నాట్లు వేసిన చెరువుల్లో నీళ్ల లేక కొంచమే పారుతున్నాయని, దీంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సాగర్ గేట్లు ఎత్తి దిగువకు వదిలినా, ఎల్ -27 లిఫ్ట్ నుండి మాత్రంరైతులకు నీరు అందడం లేదని ఆరోపించారు. గత ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే సైదిరెడ్డి లిఫ్ట్ మరమ్మతుల కోసం డబ్బులు కూడా విడుదల చేశారని, మోటార్లు మరమ్మతులు ఉన్నాయని చెపుతూ జాప్యం చేస్తున్నారన్నారు. ఈ విషయమై నేటి వరకు అధికారులు పట్టించుకోకపోవడం దారుణమన్నారు. నీటిపారుదల శాఖ మంత్రి, హుజూర్‌నగర్ శాసనసభ్యులు కెప్టెన్ నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చొరవ తీసుకొని లిఫ్ట్‌ను మరమ్మతులు చేయించి రైతులకు సాగునీరు విడుదల అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

# ముత్యాలమ్మ తల్లికి మనసారా మనసారే సమర్పణ

హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్టు 11 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ పట్టణంలోని మూడు ముత్యాలమ్మ గుడిలో అమ్మవారికి వనితా శక్తి ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో మహిళ సంఘం నాయకురాళ్లు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ఒడి బియ్యం, మనసారా మనసారే సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వనితా శక్తి ఇంటర్నేషనల్ పట్టణ శాఖ అధ్యక్షురాలు త్రిపురమల్ల నాగలక్ష్మి మాట్లాడుతూ గ్రామ దేవత అయిన ముత్యాలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసి పట్టణ ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని, పాడి పంటలతో సుభిక్షంగా జీవితాలు గడిపేలా ఆశీర్వదించాలని పెద్ద ఎత్తున మహిళ మణులచే కార్యక్రమం నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో వనితా శక్తి కార్యదర్శి

# పాత నేరేడుచర్లలో దొంగతనం

## రూ.50 వేల నగదు, వెండి, బంగారం ఆభరణాలు చోరీ

నేరేడుచర్ల ఆగష్టు 11 ప్రభాతవార్త



నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని పాత నేరేడుచర్లలో నూకల జానకమ్మ ఇంటిలో దొంగలుపడి రూ.50 వేల నగదు, 8తులాల వెండి, 2 తులాల బంగారు ఆభరణాలు గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించినట్లు నేరేడుచర్ల ఎస్ఐ రవీంద్రనాయక్ తెలిపారు. జానకమ్మ పెన్‌పహాడ్ మండలం నారాయణగూడెం గ్రామానికి శనివారం సాయంత్రం వాళ్ల అక్క ఇంటికి వెళ్లింది. ఇంటికి తాళం వేసి, బయట గేటుకు కూడా తాళం వేసి వెళ్లింది. శనివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు గోడ దూకి లోపలికి వెళ్లి గోళ్లెం కోసం తలుపులు తెరిచి లోనికి వెళ్లి బీరువా పగులకొట్టారు. అందులో ఉన్న రూ.50 వేల నగదు, సుమారు 8వేల విలువ గల 8 తులాల వెండి, రూ.1 లక్ష 40 వేల విలువగల 2 తులాల బంగారు ఆభరణాలు ఎత్తుకు వెళ్లినట్లు తెలిపారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# రైతులు కూరగాయలు పండించి అధిక రాబడి పొందాలి

మేళ్లచెరువు ఆగష్టు 11 ప్రభాతవార్త

మండలంలోని రేవూరు గ్రామంలో ఆదివారం జరిగిన రైతుల సమావేశంలో మండల వ్యవసాయాధికారి పెద్ది శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ రైతులు అన్ని రకాల కూరగాయలను పండించి అధిక రాబడి పొందాలని, ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు. అన్ని రకాల కూరగాయల సాగు గురించి, పండించే విధానం గురించి వివరించారు. రైతులు అన్ని రకాల వరి, పత్తి, మిర్చి పైర్లలో ఎరువులు, పురుగు మందుల వాడకం తగ్గించాలని, తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించాలని కోరారు. మండలంలోని అన్ని గ్రామాల రైతులందరికీ ప్రతినిత్యం అందుబాటులో ఉంటామని, వ్యవసాయదారులు ప్రతి నిత్యం వ్యవసాయశాఖ సలహాలు, సూచనలు పాటించి అధిక దిగుబడి పొందాలని కోరారు. వరి, పత్తి మిర్చి పైర్లకు వస్తున్న తెగుళ్ల గురించి, నివారణ గురించి సుదీర్ఘంగా వివరించారు. ఈ సమావేశంలో వ్యవసాయశాఖ సిబ్బంది, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## హుజూర్ నగర్ వార్త

# మాజీ కేంద్ర మంత్రి శివశంకర్ జన్మదిన వేడుకలు

హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్టు 11 ప్రభాతవార్త



కేంద్ర మాజీ న్యాయశాఖ మంత్రి, గవర్నర్, బిసి నేత దివంగత పుంజాల శివశంకర్ 95వ జన్మదిన వేడుకలు హుజూర్‌నగర్ పట్టణంలో బిసి సంక్షేమ సంఘం నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివశంకర్ చిత్రపటానికి పూలమాలలువేసి నాయకులు ఘనంగా నివాళులర్పించారు. జాతీయ బిసి సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాస్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో పుట్టి ఉన్నత చదువులు చదివి న్యాయవాదిగా, న్యాయమూర్తిగా, గవర్నర్‌గా, కేంద్ర న్యాయశాఖ మంత్రిగా వివిధ హోదాలలో ఆయన పనిచేసి దేశానికి సేవ చేశారన్నారు. ఆయన జీవితం ఎందరికో ఆదర్శ ప్రాయమని ఆయన చూపిన బాటలో సంఘ నాయకులు నడిచినపుడే నిజమైన నివాళి అర్పించిన వారమవుతామని అన్నారు. ఈ కార్య క్రమంలో బిసి సంక్షేమ సంఘనాయకులు చేపూరి నర్సింహాచారి, బండి నాగేశ్వరరావు, మేకల వెంకటేశ్వర్లు, కొట్టు శేఖర్, మేకల సైదయ్య, తండు వెంకన్నగౌడ్, కె.శ్రీనివాస్, పుప్పాల రవికుమార్, ఎరబోలు వెంకటరమణ, అన్నపురెడ్డి వసంతరెడ్డి, శాసనాల అంజి, శ్రీపాద రంగయ్య, చామర్తి నాగాచారి, అమరాచారి, బత్తిని వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# గోపాలపురంలో ఇంటింటా రక్త పరీక్షలు చేయాలి

హుజూర్‌నగర్‌రూరల్ ఆగష్టు 11 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ మండలంలోని గోపాలపురంలో విష జ్వరాలతో ప్రజలు అల్లాడుతున్నందున గ్రామ వస్థుల కు ఇంటింటికి వెళ్లి రక్త పరీక్షలు చేసి వైద్య సహాయం అందించాలని న్యాయవాది కాలువ శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గ్రామాలలో విష జ్వరాలు విజృంభిస్తున్నా వైద్యశాఖ అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. గ్రామంలో విష జ్వరాలు డెంగ్యు, చికెన్ గున్య వ్యాధులు వ్యాపించి హుజూర్‌నగర్, కోదాడ, ఖమ్మం వంటి ఆస్పత్రులలో వైద్యంపేరిట చేరి వేల రూపాయలు చికిత్స కోసం ఖర్చు చేస్తున్న పరిస్థితి ఉందన్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి ప్రత్యేక వైద్య బృందం, రక్త పరీక్షలు నిర్వహించే సిబ్బందిని పంపి వ్యాధుల నివారణకు కృషి చేయాలని కోరారు.

# శ్రీసూర్యదేవునికి ఘనంగా సహస్రనామ అర్చనలు

మేళ్లచెరువు ఆగష్టు 11 ప్రభాతవార్త

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో శ్రావణ ఆదివారం సందర్భంగా శ్రీసూర్యదేవునికి సహస్రనామ అర్చనలు, పారాయణములు, సూర్యనమస్కారములు, అభిషేకములు, హోరతులు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పచ్చదనం పెంపొందించాలి

**-జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కోటా చలం**

తిరుమలగిరి ప్రభాతవార్త:

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పచ్చదనం పరుశుభ్రత పాటించాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కోట చలం అన్నారు. ఆదివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ఆసుపత్రిలో రిజిస్టర్, రికార్డ్స్ పరిశీలించి ఆసుపత్రి ఆవరణంలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి పూల మొక్కలు నాటించాలని ఆదేశించారు. పరిసరాల పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించి ఆసుపత్రిలో అసంపూర్తిగా ఉన్న పనుల గురించి కాంట్రాక్టర్‌తో మాట్లాడారు. మందులు నిల్వ గది, ముందు గేట్, మెడికల్ ఆఫీసర్ రూం త్వరగా పూర్తి చేయాలని ఫోన్ ద్వారా కోరారు. ఆరోగ్య సిబ్బంది ప్రజలకు సీజనల్‌గా వచ్చే వ్యాధుల గురించి అవగాహన కల్పించాలని కోరారు. ఈ



కార్యక్రమంలో సూపర్‌వైజర్ స్వరూప కుమారి, నర్సింగ్ ఆఫీసర్ స్లీవ నక్షత్రం పాల్గొన్నారు.

## కొమరయ్య కుటుంబాన్ని పరామర్శించిన మున్సిపల్ చైర్ పర్సన్


తిరుమలగిరి ప్రభాతవార్త:



తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డుకు చెందిన వజ్జ కొమురయ్య మాతృమూర్తి వజ్జ కేతమ్మ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ శాగంటి అనసూయ రాములు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్, పేరాల వీరేష్, జమ్మిలాల్, గిలకత్తుల రాము గౌడ్, బానోత్ భాస్కర్, పులిగిల్ల శ్యామ్, పయ్యాముల వెంకన్న, సంకెపెల్లి రఘు, నందన్ రెడ్డి, కేతమ్మ, కుటుంబ సభ్యులను పరామర్శించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల ఘనంగా ముత్యాలమ్మ పండుగ

తిరుమలగిరి ప్రభాతవార్త:



తిరుమలగిరి మండలంలోని వివిధ గ్రామాలలో, మున్సిపాలిటీ కేంద్రంలో ఘనంగా ముత్యాలమ్మ పండుగను భక్తులు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. గ్రామాలలో అమ్మవారి గుడిలకు రంగులతో అందంగా అలంకరించి ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు బోనాలు అమ్మవారికి నైవేద్యం బోనాలు తీసుకెళ్లారు. భక్తులు కోళ్ళు, మేకలను నైవేద్యంగా సమర్పించారు. అందులో భాగంగా మున్సిపాలిటీ కేంద్రంలోని ముత్యాలమ్మ దేవాలయంలో మున్సిపాలిటీలో బోనాలు పండుగ సందర్భంగా ముత్యాలమ్మ తల్లిని మున్సిపాలిటీ చైర్మన్ శాగంటి అనసూయ రాములు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారి వెంట కౌన్సిలర్ ప్రియలతా రామ గౌడ్, గ్రామ ప్రజలు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం రాష్ట్ర మహిళా విభాగం సెక్రటరిగా ఉషారాణి


మోత్కూర్ ప్రభాతవార్త:



తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం 33 జిల్లాల పర్యటనలో భాగంగా ఆదివారం యాదగిరిగుట్ట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మోత్కూర్‌కి చెందిన రేగోటి ఉషారాణిని రాష్ట్ర మహిళా విభాగం సెక్రటరీగా నియమిస్తున్నట్లు రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు గుంటుక రూప తెలిపారు. ఈ సందర్భంగా నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా విభాగం, జిల్లా మహిళా విభాగం పాల్గొన్నారు.

## ధర్మపురంలో ఘనంగా బోనాల పండుగ

మోత్కూర్ ప్రభాతవార్త:



మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని ధర్మపురంలో ఆదివారం ఘనంగా బోనాల పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా వారి ఆనవాయితీ ప్రకారం ముత్యాలమ్మకు బోనాలు సమర్పించి మేకపోతులను బలి ఇవ్వడం జరిగింది. ముత్యాలమ్మ తల్లికి మొక్కులు చెల్లించారు. ఈ కార్యక్రమంలో మోత్కూర్ మండల కాంగ్రెస్ నాయకుడు జినుకల కనకయ్య పిలుపుమేరకు మోత్కూర్ టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండగొని రామచంద్రు, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కారుపోతుల వెంకట్, కళ్లెం నర్సయ్య, గ్రామ పెద్దలు వర్రే లింగయ్య, అంబటి కనకయ్య, నల్ల లింగయ్య, అంకర్ల రమేష్, వర్రే సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## పద్మాశాలి సంఘం రాష్ట్ర కమిటీలో మోత్కూరు వాసులకు దక్కిన చోటు

మోత్కూర్ ప్రభాతవార్త:

తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం 33 జిల్లాల పర్యటనలో భాగంగా ఆదివారం యాదగిరిగుట్ట మండల కేంద్రంలోని శుభం గార్డెన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు కమ్మర్తపు మురళి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీకి యాదాద్రి జిల్లా మోత్కూర్ నుండి ఆర్గనైజింగ్ సెక్రటరీగా గుండు ప్రసాద్, జాయింట్ సెక్రెటరీగా పోచం బిక్షపతిని నియమిస్తూ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిక్కా వెంకటేశ్వర్లుతో కలిసి నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీ, మండల కమిటీ, కుల బంధువులు తదితరులు పాల్గొన్నారు



## తుంగతుర్తి వార్త

తిరుమలగిరి, మోత్కూర్, శాలిగౌరారం, అడ్డగూడూరు, నాగారం

## ఈనెల 16న వరలక్ష్మీ వ్రతంరోజు సామూహిక కుంకుమార్చనలు

**-శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో శ్రీ శ్రీమన్నారాయణ భక్త బృందం ఆధ్వర్యంలో కార్యక్రమం**



రాజాపేట ప్రభాతవార్త:

మహిమాన్విత శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో శ్రావణమాసంలో ఈనెల 16వ తేదీ శుక్రవారం వరలక్ష్మి వ్రతం పండుగ సందర్భంగా సామూహిక కుంకుమార్చన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు శ్రీ శ్రీమన్నారాయణ భక్త బృందం తెలిపారు. పుణ్య స్త్రీలు ఎవరైనా ఈ కార్యక్రమంలో పాల్గొన వచ్చునని, సాయంత్రం 6 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందని, కేవలం మంగళహారతి వెంట తీసుకొని రావాలని తెలిపారు. పూజకు అవసరమయ్యే సామాగ్రి బాలయ్య ట్రస్ట్ అభివృద్ధి సేవా కమిటీ సబ్యులు ఏర్పాటు చేస్తారని వారు చెప్పారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వివరించారు. అమ్మవారి రూపాన్ని తయారుచేసి ఆ దేవత సమక్షంలో సామూహిక కుంకుమార్చన నిర్వహించనున్నట్లు మహిళలు తెలిపారు. అనంతరం ఆలయ పూజారిచే ఆశీర్వచనం తీర్ధ ప్రసాద వితరణ, అల్పాహారం ఉంటుందన్నారు. మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని, అమ్మవారి ఆశీస్సులు పొందాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ర్యాపాక భాగ్యలక్ష్మి, పెంట రజిత, బిర్రు భాగ్యలక్ష్మి, భోగ లత, రంగ లక్ష్మి, వేముల లత, చామకూర అరుణ తదితరులు ఉన్నారు.

## మాజీ గ్రంధాలయ సంస్థ చైర్మన్ అల్లం ప్రభాకర్‌రెడ్డి సతీమణి ఉమారాణి మృతి

హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్టు 11 ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు, మాజీ జిల్లా గ్రంధాలయ చైర్మన్ అల్లం ప్రభాకర్‌రెడ్డి సతీమణి ఉమారాణి ఆదివారం సాయంత్రం 7గం.ల సమయంలో హైదాబాద్‌లో చికిత్స పొందుతూ గుండెపోటుతో మృతి చెందారు. ఉమారాణి గత కొన్ని సంవత్సరాలుగా కిడ్నీ సమస్యతో బాధపడుతూ హైద్రాబాద్‌లో ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ క్రమంలో అకస్మాత్తుగా ఆమెకు సడెన్‌గా హార్ట్ స్ట్రోక్ రావడంతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. సోమవారం హుజూం



నగర్‌లో అంత్యక్రియలు జరుగుతాయి. ఆమె పార్థివ దేహాన్ని పట్టణంలోని శ్రీనగర్ కాలనీలో బంధువుల, ప్రముఖుల సందర్శనార్థం ఉంచారు.ఆమె మృతి పట్ల పట్టణ కాంగ్రెస్ ప్రముఖులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు అల్లం ప్రభాకర్‌రెడ్డిని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## బీమాపై డ్వాక్రా మహిళలకు అవగాహన సదస్సు

బచ్చన్నపేట, ఆగస్టు 11 (ప్రభాతవార్త :



మహిళా సంఘాలకు రుణాలిస్తూ ఆర్థికంగా సాధికారత సాధించేలా ప్రభుత్వం ప్రోత్సహిస్తూనే నారీమణుల కోసం బీమా పథకాన్ని అమల్లోకి తెచ్చింది. ఉచితంగా రుణబీమా, ప్రమాద బీమా కల్పిస్తోంది. సంఘంలో రుణంపొందిన మహిళ అనుకోకుండా మరణిస్తే కుటుంబ సభ్యులపై ఆర్థికభారం పడకుండా బీమా ఆదుకుంటుంది. స్వయం సహాయక సంఘాల్లోని మహిళలకు స్త్రీనిధి ద్వారా ఒకటి, బ్యాంకు లింకేజీ ద్వారా మరొకటి బీమా పథకాలున్నాయి. వీటిని 18నుంచి 60ఏళ్ల లోపు వారికి అమలుచేస్తారు. ప్రభుత్వమే సంబంధిత ప్రీమియం డబ్బులు చెల్లిస్తుంది. సంఘంలో సభ్యురాలైతే ఈ బీమా పథకానికి అర్హులు. మహిళ చనిపోతే కుటుంబ సభ్యులు తగిన ఆధారాలను సంబంధిత కార్యాలయంలో సమర్పిస్తే రూ.10లక్షలు అందిస్తారు. యాభైశాతం వైకల్యమైతే రూ.5లక్షలు ఇస్తారు. నూతనంగా ఎలాంటి ధ్రువపత్రాలు అందించాల్సిన అవసరం లేదు. పొదుపు మొత్తం క్రమం తప్పకుండా చెల్లించి ఉండాలి. డ్వాక్రా మహిళా సంఘాల గ్రూపు సభ్యులకు ఇదొక వరంలా ఉపయోగపడుతుందని డీఆర్‌డీఏ అధికారులు వెల్లడించారు.

## పోలీసు వారి కళాబృందం

చిల్పూరు, ఆగస్టు 11 (ప్రభాతవార్త :



మండలంలోని లింగంపల్లి గ్రామంలో ఆదివారం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు పోలీస్ కళాబృందంచే ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు ఎస్ఐ సిరిపురం నవీన్‌కుమార్ తెలిపారు. ఈసందర్భంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఎస్ఐ నవీన్‌కుమార్ మాట్లాడుతూ మూఢనమ్మకాలు నమ్మవద్దని, యువత గంజాయి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. అలాగే ఏదైనా హాని జరిగినప్పుడు వందకు డయల్‌చేయాలన్నారు. కార్యక్రమంలో ఏఎస్ఐ జయకుమార్, కానిస్టేబుల్ యాదగిరి, మాజీ సర్పంచ్ ఏదునూరి రవీందర్, కందకోల బాలరాజు ప్రజలు పాల్గొన్నారు.

## 31వరకు అంబేద్కర్ డిగ్రీ, పీజీ కోర్సుల్లో ప్రవేశ గడువు

ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 11 (ప్రభాతవార్త :

డా.బీఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో డిగ్రీ, పీజీ కోర్సులు, బీఎల్ఐసి, ఎమ్మెల్యేసి, పీజీ డిప్లమో, పలు సర్టిఫికెట్ కోర్సుల్లో 2024-25విద్యాసంవత్సరం ప్రవేశాలకు ఈనెల 31చివరి తేదీ అని విశ్వవిద్యాలయం ప్రాంతీయ సంచాలకులు, ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.సుంకరి జ్యోతి తెలిపారు. ఆదివారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ పైన పేర్కొన్న కోర్సుల్లో రాష్ట్రంలోని స్టడీ సెంటర్లలో చేరడానికి విద్యార్హతలు, ఫీజు, కోర్సులు వివరాలను వెల్లడించారు.



## ఎమ్మెల్యేను కలిసిన శ్రీపతిపల్లి గ్రామప్రజలు

చిల్పూరు, ఆగస్టు 11 (ప్రభాతవార్త :



మండలంలోని శ్రీపతిపల్లి గ్రామ కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే కడియం శ్రీహరిని ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి గ్రామ సమస్యలు వివరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సానుకూలంగా స్పందించి శ్రీపతిపల్లి గ్రామాభివృద్ధికి తన పూర్తిసహకారం ఉంటుందన్నారు. గ్రామంలో ఏసమస్య ఉన్నా తన దృష్టికి తీసుకవస్తే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. సోషల్‌మీడియాలో వచ్చే తప్పుడు ప్రచారాలు నమ్మవద్దని, గ్రామాభివృద్ధి చేసే దిశగా ముందుకు వెళ్లుదామన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు గడ్డమీది సురేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బైరి సత్యనారాయణ, కేశిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, మాలోతురాజు, రంగురమేష్, మోతె మహేష్, నీల కర్ణాకర్, నాగరాజు, గడ్డం సిద్దయ్య, కొయ్యడ రందాస్, వెంకన్న, సాంబరాజు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మహేష్‌ను పరామర్శించిన బీజేపీ నాయకులు

పాలకుర్తి ఆగస్టు 11 (ప్రభాతవార్త :



మండలంలోని చెన్నూరు గ్రామానికి చెందిన చిన్ననాటి స్నేహితుడు మూల మహేష్ తల్లి లీల మృతిచెందగా విషయం తెలుసుకున్న బీజేపీ మండలఅధ్యక్షుడు దుంపల సంపత్, మండల ఉపాధ్యక్షులు కమ్మగాని నాగేష్‌గౌడ్, కమ్మగాని శ్రీనివాస్‌గౌడ్ పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తంచేశారు. కార్యక్రమంలో బీజేపీ మండల నాయకులు పాల్గొన్నారు.

## మాజీ జడ్పీటీసీ జన్మదిన వేడుకలు

పాలకుర్తి, ఆగస్టు 11 (ప్రభాతవార్త :



పాలకుర్తి మాజీ జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాస్‌రావు జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండలకేంద్రంలోని మాఇల్లు అనాథ ఆశ్రమంలో శ్రీనివాసరావు జన్మదినం సందర్భంగా అనాథ పిల్లలకు ఆర్థికసాయంతోపాటు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మా ఇల్లు ఆశ్రమ నిర్వాహకులు మలిదశ తెలంగాణ ఉద్యమానికి ముగ్గుపోసిన వాళ్లలో ఒకరైన గాదె ఇన్నారెడ్డి తన జన్మదినం సందర్భంగా కలిసినందుకు సంతోషం వ్యక్తం చేస్తూ పిల్లల మధ్య జన్మదిన వేడుకలు నిర్వహించినందుకు సంతోషం వ్యక్తంచేశారు. మలిదశ ఉద్యమంలో కలిసి పనిచేసిన గత జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. కార్యక్రమంలో మాచర్ల ఎల్లయ్య, దొంతమల్లు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బోనాల పండుగ

అశ్వాపురం,ఆగస్టు10,(ప్రభాతవార్త.

మండలంలోని మొండికుంట మల్లెలమడుగు రామచంద్రాపురం ఆనందాపురం మిట్టగూడెం జగ్గారం గ్రామాలలో మహిళలు ఆదివారం బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామదేవతలైన బొడ్రాయి ముత్యాలమ్మకు మొక్కులు చెల్లించుకొని బోనాలు సమర్పించారు.గ్రామాలు పాడిపంటలతో తులతూగాలని ప్రజలు కుటుంబసభ్యులు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరుకుంటూ మొక్కులు చెల్లించుకున్నారు.ఈ వేడుకలలో మహిళలు చిన్నారులు గ్రామస్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## భద్రతను పరిశీలించిన సెక్యూరిటీ సిబ్బంది

ప్రభాతవార్త, సూర్యాపేట:



స్వతంత్ర దినోత్సవం వేడుకలు సందర్భంగా జిల్లా పోలీసు భద్రత చర్యలు చేపట్టిన సందర్భంగా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు వేడుకలు నిర్వహించనున్న జిల్లా కేంద్రంలో సెక్యూరిటీ సిబ్బంది భద్రత తనిఖీలు చేశారు. సెక్యూరిటీ సిబ్బంది పోలీస్ డాగ్‌తో జిల్లా కేంద్రంలో తనిఖీలు నిర్వహించారు. హైటెక్ బస్టాండ్, కొత్త బస్టాండ్, ఫ్లై ఓవర్, పాత బస్టాండ్, పరేడ్ గ్రౌండ్‌కు వచ్చే రోడ్డు మార్గాలను, పాత భవనాలు, రద్దీ ప్రదేశాలు తనిఖీ చేశారు. స్వతంత్ర దినోత్సవ వేడుకలకు హాజర వుతున్న ముఖ్య అతిదులు, విద్యార్థులు, పౌరులు, ప్రజాప్రతినిధులు, అధికారుల రక్షణలో భాగంగా ఆదివారం తనిఖీలు నిర్వహించామని సెక్యూరిటీ సిబ్బంది పేర్కొన్నారు.

## రాజ్యాంగ లక్ష్యాల సాధనకై పనిచేయాలి

-శాసన మండలి సభ్యులు అలుగుబెల్లి నర్సిరెడ్డి



**ప్రభాతవార్త, సూర్యాపేట:** తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టీఎస్ యుటిఎఫ్) సూర్యాపేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆదివారం 5న సంవత్సరాల ఉపాధ్యాయ ఉద్యమం-టీఎస్ యుటిఎఫన ప్రస్థానం సదస్సు జరిగింది. టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎన్.సోమయ్య అధ్యక్షత వహించిన ఈ సదస్సుకు శాసనమండలి సభ్యులు అలుగుబెల్లి నర్సిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. యూటీఎఫ్ నిరంతరం హక్కులు, బాధ్యతలు రెండు నేత్రాలుగా ఆశయాల సాధన కోసం పనిచేస్తున్నదని తెలిపారు. ప్రభుత్వాలు రాజ్యాంగ లక్ష్యాల కోసం పనిచేస్తున్నప్పుడు అందరికీ సమన్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్.రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.అనిల్ కుమార్, రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ జే.యాకయ్య, జిల్లా ఉపాధ్యక్షులు పి.శ్రీనివాసరెడ్డి, కే.అరుణ భారతి, జిల్లా కోశాధికారి జి.వెంకటయ్య, జిల్లా కార్యదర్శులు సిహెచ్.వీరారెడ్డి, బి.పాపిరెడ్డి, ఎం.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి మాజీ కార్మికులకు వెంటనే రివైజ్డ్ పెన్షన్ ఇవ్వాలి

మణుగూరు, (ప్రభాతవార్త, ఆగస్టు 11 :

సింగరేణి సంస్థలో పనిచేసిన మాజీ కార్మికులకు రివైజ్డ్ పెన్షను వెంటనే ఇవ్వాలని మణుగూరు ఏరియా సీఐటీయూ బ్రాంచి కార్యదర్శి వి.వెంకటరత్నం అన్నారు. ఆయన ఆదివారం స్థానిక శ్రామికభవన్ సీఐటీయూ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. మణుగూరు ఏరియాలో పదవీవిరమణ పొందిన కార్మికులకు 11వ వేతన సవరణ పెన్షన్‌ను ఇవ్వాలని అన్నారు. ఇప్పటివరకు రిటైర్డ్ కార్మికులు 10వ వేతన ఒప్పందం జీతం ప్రకారమే పెన్షన్‌ను తీసుకుంటున్నారని, వారికి 11వ వేతన ఒప్పందం ప్రకారం పెరిగిన జీతాలతో లెక్కకట్టి పెన్షన్‌ను రివైజ్‌చేసి ఇవ్వాలని కోరారు. టీవీఎంవీ ప్రసాద్, లక్ష్మణరావు, రామ్మూర్తి, ఈశ్వరరావు, విల్సన్‌రాజు, ప్రభాకర్‌రావు, భిక్షపతి, రాజ్‌కుమార్, బుచ్చిరెడ్డి, శ్రీకాంత్, కల్లోజుల శ్రీను, సుమన్ పాల్గొన్నారు.

# ఏడాది లోపు ఐదు ఎత్తిపోతలు పూర్తి చేస్తాం

### మొదటి పేజి తరువాయి :

కొత్తపల్లి, వాడపల్లి గ్రామాల్లోని 8610 ఎకరాలకు సాగు నీరుఅందుతుందన్నారు. వీర్లపాలెం-2 పథకం కింద 2,500 ఎకరాలకు సాగునీరు అందించేందుకు రూ.32.22 కోట్లతో పాటు రూ.9 కోట్ల 30లక్షల ప్రతిపాదిత వ్యయంతో 316 ఎకరాలకు సాగు నీరు అందించేందుకు



తోపుచర్ల ఎత్తిపోతల పనులకు పరిపాలన అనుమతులు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. రూ.75.93 కోట్లతో కేశవాపురం ఎత్తి పోతల ద్వారా 5875 ఎకరాలకు సాగు నీరు అందించాలని రూ.75.3కోట్లు కేటాయించినట్లు



తెలిపిన మంత్రి నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్ట్ ద్వారా ఈ ఏడాది రెండు పంటలకు సరిపడా సాగునీటిని అందించ నున్నామన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గం పరిధిలోని 5 లిఫ్టులకు కావాల్సిన నిధులతో పాటు, ఎడమకాలువకు అనుసంధానంగా ఉన్న మేజర్లు మైనర్ కాలువల్లో పూడికతీత, చెట్ల తొలగింపుకు 24గంటల్లో నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో మొత్తం 5 లిఫ్ట్ ఇరిగేషన్లకు అవసరమైన రూ.490 కోట్లనుతక్షణమే విడుదల చేస్తు న్నామని



ప్రకటించారు. వచ్చే ఏడాది స్వాతంత్ర దినోత్సవ నాటికి ఈ 5 లిఫ్టులను పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను, ప్రాజెక్ట్ సీఈని మంత్రి అదేశారు.

**వాచ్యతండాకు 2- ఎత్తిపోతలు మంజూరు చేయాలి: ఎమ్మెల్యే**

పదేళ్ల నుండి మిర్యాలగూడ నియోజకవర్గంలోని ఎత్తిపోతల పథకాల పూర్తికి గత ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపట్టలేదని చెంతనే కృష్ణానది నీరు ఉన్నప్పటికీ ఉయోగం లేకుండా పోయిందని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. దున్నపోతులగండి, బొత్తపాలెం, వీర్లపాలెం, తోపుచర్ల, కేశవాపురం, ఐదు ఎత్తిపోల పథకాల ద్వారా ఈ ప్రాంత రైతాంగానికి పూరి స్థాయిలో సాగు నీరు అందించి సస్యశ్యామలవుతుందన్నారు. ఏడాది లోపు పథ కాలాన్ని పూర్తి చేస్తామనం ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. వాత్యతండా 2 ఎత్తిపోతల పథకంతో పాటు 3 చెక్‌డ్యాములను మంజూరు చేయాలని మంత్రిని కోరగా అయన వెంటనే అంగీకారం తెలిపారు. దీంతో రైతుల తరుపున ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. హెలి కాప్టర్‌లో వచ్చిన మంత్రి ఉత్తమ్‌కు హెలిప్యాడ్ వద్ద జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్), స్థానిక ప్రజాప్రతినిధులు స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నీటిపారుదల శాఖ సెక్రటరీ ప్రశాంత్‌జీవన్‌పాటిల్, ఇంజనీర్ ఇన్‌చీఫ్ అనిల్, మిర్యాలగూడ అర్డీఓ శ్రీనివాస్‌రావు, డిసిసి అధ్యక్షులు శంకర్‌నాయక్, దీరావత్ స్కైలాబ్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిల శ్రీనివాస్, తమ్మడబోయిన అర్జున్, చిలుకూరు బాలు, కౌన్సిలర్ దేశిడి శేఖర్‌రెడ్డి, 25వ వార్డు ఇంచార్జి గోదాల జానకీరామ్‌రెడ్డి, మేకల శ్రీనివాస్‌రావు తదితరులు పాల్గొన్నారు.



# విజృంభిస్తున్న విష జ్వరాలు

### మొదటి పేజి తరువాయి :

**పెన్‌పహాడ్,11ఆగష్టు,ప్రభాతవార్త:**

వానాకాలం సీజన్ మొదలు కావడతో ఈ సీజన్‌లో వ్యాపించే విషజ్వరాలు విజృంభిస్తున్నాయి.ఈ విష జ్వరాలు మండలంలో రోజు రోజుకూ పెరిగిపోతున్నాయి.ముఖ్యంగా రక్త కణాలు తగ్గించి విజృంభిస్తున్న డెంగ్యూ కేసులు ప్రతి గ్రామంలో నమోదు అయ్యాయి.విషజ్వరం లేని ఇల్లే లేదంటే అతిశయోక్తి కాదేమో..ప్రతి గ్రామంలో మినిమమం 5నుండి 10 కేసులు డెంగ్యూ కేసులు నమోదు కావడం విశేషం.వీటితోపాటు మలే రియా, టైఫాయిడ్ జ్వరాలు లెక్కలేనన్ని నమోదు అవు తున్నాయి. బాధితులకు



జ్వరం రెండు మూడు రోజుల్లో తగ్గినా ఒళ్లు నొప్పులు మాత్రం నెల రోజుల పాటు ఉంటున్నాయని ఆవేధన వ్యక్తం చేస్తున్నారు.మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంఓ సరైన మందులు లేక టెస్టులు చేయక జ్వర బాధితలు సూర్యాపేటలోని ప్రైవేట్ ఆసుపత్రులలో చేరుతున్నారు.ప్రతి డెంగ్యూ వ్యాధిగ్రస్తులు 40 వేల రూపాయలను ఖర్చు పెట్టుకుంటున్నారు.జిల్లాలో 162 మందికి డెంగ్యూ కేసులు నమోదు అయినట్లు అధికారులు లెక్కలు చెబుతున్నా ,మరోవైపు ప్రైవేటు ఆసుపత్రులలో వైద్యం చేయించుకునేవారిలో పెద్ద ఎత్తున డెంగ్యూ కేసులే ఉన్నట్లు సమాచారం.అంతేకాకుండా 1100 వరకు మలేరియా ,టైఫాయిడ్ కేసులు ఒక నెలలోనే నమోదు అయినట్లు లెక్కలు చెబుతున్న అధికారులు మండలంలోని వివిద గ్రామాలలో విష జ్వరాలపై అవగాహన కల్పించడంలో వైఫల్యం చెందారు. పేరుకే దోమల నిర్మూలనకు ఫాగింగ్ చేస్తూ ,బ్లీచింగ్ పౌడర్ చల్లుతూ ఆయిల్ బాల్స్ అక్కడక్కడ డ్రైనేజీల్లో గ్రామ పంచాయతీ సిబ్బంది వేస్తూ కాలం గడుపుతున్నారుతప్ప సరైన వైద్యం అందించే నాథులే కరువయ్యారు.మండలం లోని ఒక ధర్మపురం గ్రామంలోనే 10 కేసుల వరకు నమోదు అయినట్లు స్థానికులు చెబు తున్నారు. అదేవిదంగా పక్క గ్రామమైన భక్తలపురం, మహ్మ దాపురం, లింగాల,దుపహాడ్,పెన్‌పహాడ్ గ్రామాలలో సైతం అధిక సంఖ్యలో డెంగ్యూ ,విష జ్వరాలు నమోదైనట్లు సమాచారం.ఇంత జరుగు తున్నా ఆరోగ్య సిబ్బంది గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించడంలో విఫలమయ్యారు. ఇప్పటికైనా సీజనల్ వ్యాధులపై ఆరోగ్య సిబ్బంది గ్రామాలలో అవగాహన కల్పించి విషజ్వరాల విజృంభనకు అడ్డుకట్ట వేయక పోతే ఇంకా అనేకమది డెంగ్యూ,మలేరియా ,టైఫాయిడ్ వ్యాధులబారిన పడే అవకాశం లేకపోలేదు.ఈ విష జ్వరాలకు జిల్లా ఆరోగ్య శాఖ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే....

# ఎట్టి పరిస్థితులలో డిండి, ఎస్ఎల్‌బిసిల పూర్తి

### మొదటి పేజి తరువాయి :

నల్గొండ జిల్లా పర్యటనలో భాగంగా ఆదివారం ఆయన ముందుగా అడవిదేవులపల్లి మండలం,చిట్యాల వద్ద దున్నపోతుల గండి ఎత్తిపోతల పథకంపై సమీక్షించి,అనంతరం హెలికాప్టర్లో డిండి చేరుకొని సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలో జిల్లాలోని దేవరకొండ నియోజకవర్గంతో పాటు,మునుగోడు ఇతర నియోజకవర్గాలలో చేపట్టిన ప్రాజెక్టుల పనులపై జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి, స్థానిక శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్, మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, ఇరిగేషన్ ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తమ ప్రభుత్వ హాయంలో ఎట్టి పరిస్థితులలో ఎస్ఎల్‌బిసి సొరంగం పనులను,డిండి ప్రాజక్టును పూర్తిచేస్తామన్నారు.ఎస్ఎల్ బిసి టన్నెల్ నిర్మాణంలో ఒక వైపు నుంచి ఒక రకమైన సమస్య ఉంటే మరోవైపు నుంచి ఇంకో సమస్య ఉందని, అయినప్పటికీ సమస్యలన్నీ తీరుస్తూ ఎట్టి పరిస్థితుల్లో నిర్మాణాన్ని పూర్తి చేస్తామని తెలిపారు.ఎస్ ఎల్‌బిసి సొరంగ మార్గం పూర్తి చేయడానికి 460 కోట్లతో రివైజ్డ్ ఎస్టిమేషన్స్ వేసి మంజూరుకు క్యాబినెట్ ముందుకు తీసుకెళ్ళామన్నారు. డిండి లిఫ్ట్ ఇరిగేషన్ పథకం ద్వారా మూడున్నర లక్షల ఎకరాలకు సాగు నీరు అందించడానికి ముందుకు వెళ్తున్నామని తెలిపారు.దేవరకొండ





నియోజకవర్గంలో మంజూరై ఉన్న అంబాభవాని,కంబాలపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలను పూర్తి చేస్తామని చెప్పారు.దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ మాట్లాడుతూ ఐదేళ్ల కాలంలో డిండి,ఎస్ఎల్బీసీ నిర్మాణాన్ని పూర్తి చేయాలని కోరారు. సింగరాయపల్లి ప్రాజెక్టుకు 119 కోట్లు మంజూరు అయ్యాయని, రూ.93 కోట్లు విడుదలయ్యాయని,80 శాతం పనులు పూర్తయ్యాయని,కేవలం 20% పనులు మాత్రమే పెండింగ్లో ఉన్నందున వెంటనే వాటిని పూర్తి చేయాల్సిందిగా మంత్రికి విజ్ఞప్తి చేశారు. గొట్టిముక్కల ప్రాజెక్ట్ దాదాపు పూర్తయిందని, మూడున్నర ఎకరాలకు సంబంధించి భూసేకరణ సమస్య ఉందని, అలాగే రోడ్డు సమస్య ఉందని వాటిని పరిష్కరించాలని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. చింతపల్లి రిజర్వాయర్ భూసేకరణ సమస్య వల్ల పనులు ముందుకు సాగట్లేదని తెలుపగా మంత్రి మాట్లాడుతూ సమస్యను పరిష్కరించేందుకు ప్రత్యామ్నాయ మార్గాలు చూడాలని జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డిని ఆదేశించారు. అదేవిధంగా చింతపల్లి రిజర్వాయర్లో భూమి కోల్పోతున్న రైతుల సమస్యలను సైతం మానవతా దృక్పథంతో పరిశీలించి పరిష్కరించాలన్నారు.డిండి లిఫ్ట్ ఇరిగేషన్, ఎస్ఎల్బిసి పనులపై ప్రతి నెల సమీక్షించాలని శాసనసభ్యులు మంత్రికి విజ్ఞప్తి చేశారు.మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ ప్రాజెక్టుల్లో భూములు కోల్పోయిన,కిష్టరాంపల్లి,చర్లగూడెం రిజర్వాయర్ల కింద భూములు కోల్పోయిన నిర్వాసితులకు ఇబ్రహీంపట్నం వద్ద భూ నిర్వాసితులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరారు.ప్రపంచంలోనే అత్యధిక ఫ్లోరైడ్ ఉన్న ప్రాంతం మునుగోడు నియోజకవర్గమని,ఎస్ఎల్‌బిసి,డిండి ఎత్తిపోతల పథకాలు పూర్తి చేస్తామని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చెప్పడం చాలా అభినందనీయమన్నారు. డిండి ఎత్తిపోతల పథకంలో కిష్టరాంపల్లి,చర్లగూడెం ప్రాజెక్టులు చాలా పెద్దవని, ఈ రెండు ప్రాజెక్టుల కింద భూములు కోల్పోయిన నిర్వాసితులకు 2018లో 4 మరియు 5 లక్షలు మాత్రమే పరిహారం అందిందని,కనీసం ఆర్అండ్ఆర్ ప్యాకేజీలో న్యాయం చేయా లన్నారు.ఉదయసముద్రం ప్రాజెక్టు కింద మునుగోడు నియోజక వర్గంలో ఆయకట్టును మరో 20000 ఎకరాలకు పెంచాలని మంత్రిని కోరారు. పునాదిగాని కాలువ, ధర్మారెడ్డి కాలువ, పిలాయిపల్లి కాలువ స్థిరీకరణను పెంచాలని కోరారు. నీటిపారుదల శాఖ కార్యదర్శి ప్రశాంత్ జీవన్‌పాటిల్, ఇంజనీరింగ్ ఇన్ చీఫ్ అనిల్, నల్గొండ జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి, అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్, ఇరిగేషన్ ఎస్సి వెంకటేశ్వర్లు, సిఈ నాగేశ్వరరావు, ఇరిగేషన్ డివిజనల్ ఈఈ లు ఆనంద రావు, శ్రీధర్‌రావు, సత్యనారాయణ డివిజన్ డీఈలు ప్రభాకర్, మనోహర్, శ్రీనివాస్, ఆర్డీవో శ్రీరాములు, తహశీల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో డాని యల్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శంకర్ నాయక్, మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు నల్లవెల్లి రాజేష్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు భాస్కర్‌రెడ్డి, నాగార్జు నరెడ్డి, మేకల కాశన్న, బాదమోని శ్రీనివాస్‌గౌడ్,వెంకటేష్, గడ్డమీది సాయిపాల్గొన్నారు.

